1 St Year
Happy Work Anniversary.

షణ్ముఖ
SHANMUKHAVELUGU
# వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

RNI : APTEL / 2023 / 89152

Good for Health
Best for Readers
THE POWER OF RK PEN

సంపుటి : 2 సంచిక : 320 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ సోమవారం 17 నవంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 320 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Monday 17 November 2025 PAGES : 8 PRICE : 3/-



## ప్రమాణాలున్న పంటలకు హామీ



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

వ్యవసాయంలో స్థిరమైన ఆదాయం రావాలన్నా, పంట ఉత్పత్తుల కొనుగోలుకు హామీ లభించాలన్నా.. అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా సాగు విధానాలు అవలంబించాలని జాతీయ, అంతర్జాతీయ నిపుణులు సూచించారు. సదస్సులో వ్యవసాయశాఖ మంత్రి అచ్చెన్నాయుడు మాట్లాడుతూ.. 'ఏఐ ఆధారిత సేద్యంపై రైతులు దృష్టి సారిస్తున్నారు. మార్కెట్ ధరల విషయంలో ఇబ్బందులున్నాయి' అని సూచించారు. రైతులు, సాగు విస్తీర్ణానికి సంబంధించిన సమాచారాన్ని వారి అంగీకారంతో ప్రైవేటు రంగానికి అందుబాటులో ఉంచుతామని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమశాఖ వ్యూహాత్మక సలహాదారు రాజీవ్‌గుప్తా వివరించారు. సాంకేతికత రైతులకు ఉపయోగపడేలా, వారు ఎదుర్కొనే సమస్యలకు పరిష్కారం చూపేలా ఉండాలని ఆక్వా ఎక్స్ఛేంజి సీఈఓ పవన్ కొసరాజు అభిప్రాయపడ్డారు. -మిగతా 5లో

## కూటమి ప్రభుత్వంలో ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోంది



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ పర్యటించారు. ఈ సందర్భంగా పలు అభివృద్ధి కార్యక్రమాల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా పట్టణంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ముదిరెడ్డిపల్లిలోని చేనేత కార్మికులకు రాయితీ పనిముట్లను పంపిణీ చేశారు. ప్రపంచ పటంలో హిందూపురం నిలిచేలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడతామని బాలకృష్ణ హామీ ఇచ్చారు. కూటమి ప్రభుత్వంలో ఏపీ శరవేగంగా అభివృద్ధి చెందుతోందని చెప్పారు. ఈ సందర్భంగా కనకదాసు విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

## సమాజంపై అపూర్వ ప్రభావం చూపిన మహనీయుడు రామోజీరావు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

రామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు జయంతి సందర్భంగా ఏపీ సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ నివాళు లర్పించారు. నిష్పక్షపాత జర్నలిజానికి ఆయన నూతన ప్రమాణాలు ఏర్పరిచారని చంద్రబాబు కొనియాడారు. 'ఈనాడు' సంస్థల ద్వారా సమాజంపై అపూర్వమైన ప్రభావం చూపిన మహనీయుడు అని పేర్కొన్నారు. వ్యాపారాల్లోనూ ప్రజాహితం, విలువలు, నైతికతను చూపిన అరుదైన దూరదృష్టి కలిగిన వ్యక్తి అని చెప్పారు. రామోజీరావు జయంతి సందర్భంగా ఆయన చూపిన మార్గాన్ని శాశ్వత స్ఫూర్తిగా మలుచుకుందామని పిలుపునిచ్చారు. తెలుగు వెలుగు రామోజీరావు జయంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ నివాళు లర్పిస్తున్నట్లు లోకేశ్ పేర్కొన్నారు. "క్రమశిక్షణ, అంకితభావం, నిజాయతీతో 'ఈనాడు' గ్రూపు సంస్థలను అగ్రస్థానంలో నిలిపిన విలువల శిఖరం రామోజీరావు. ప్రజా శ్రేయస్సే లక్ష్యంగా తెలుగు సమాజానికి ఎనలేని సేవలు అందించిన ఆయన మనకు నిత్య స్ఫూర్తి" అని లోకేశ్ అన్నారు.రామోజీరావు జీవితం.. భవిష్యత్ తరాలకు ఆదర్శం: అచ్చెన్నాయుడురామోజీ గ్రూప్ సంస్థల వ్యవస్థాపకులు రామోజీరావు జయంతి సందర్భంగా ఏపీ మంత్రి అచ్చెన్నాయుడు నివాళులర్పించారు. రామోజీరావు జీవితం.. భవిష్యత్ తరాలకు ఆదర్శప్రాయమన్నారు. ఒక వ్యక్తిగా మొదలై శక్తిమంతమైన వ్యవస్థగా ఎదిగారని కొనియాడారు. ఆయన ప్రతి రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చారని, ప్రజా శ్రేయస్సు కోసం శ్రమించి.. విలువలతో వ్యాపారం నడిపారన్నారు. ఆయన ప్రయాణం భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలుస్తుందన్నారు.

# ఎర్రచందనం స్మగ్లింగ్‌పై పవన్ ఉక్కుపాదం

- ఎర్రచందనం అక్రమ రవాణాపై ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సమీక్ష
- స్మగ్లింగ్ నిరోధక టాస్క్‌ఫోర్స్‌కు మళ్లీ జీవం పోస్తామన్న పవన్
- గత ఐదేళ్లలో లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికేశారని ఆరోపణ
- ఎర్రచందనం ఆదాయంలో కొంత భాగం వనాల సంరక్షణకే కేటాయిస్తామన్న పవన్



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

రాష్ట్ర అమూల్య సంపద అయిన ఎర్రచందనం పరిరక్షణకు, అక్రమ రవాణా నిరోధానికి ఉప ముఖ్యమంత్రి, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ పటిష్టమైన చర్యలకు శ్రీకారం చుట్టారు. శేషాచలం అడవుల నుంచి ఒక్క ఎర్రచందనం దుంగ కూడా బయటకు వెళ్లకుండా కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. శనివారం అటవీశాఖ ఉన్నతాధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన ఆయన, ఎర్రచందనం అమ్మకం ద్వారా వచ్చే ఆదాయంలో నిర్దేశిత శాతాన్ని తిరిగి వనాల అభివృద్ధి, సంరక్షణకే కేటాయించే ఆలోచన చేస్తున్నట్లు స్పష్టం చేశారు. గత ప్రభుత్వ హయాంలో ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధక టాస్క్ ఫోర్స్ ను నిర్వీర్యం చేశారని పవన్ కల్యాణ్ ఆరోపించారు. 2019 -24 మధ్య కాలంలో లక్షలాది ఎర్రచందనం చెట్లను నరికి అక్రమంగా తరలించారని, తిరుపతిలోని గోదాముల్లో పట్టుబడిన దుంగలే ఇందుకు నిదర్శనమని అన్నారు. ఇకపై అలాంటి పరిస్థితి పునరావృతం కానివ్వబోమని, స్మగ్లింగ్ కింగ్‌పిన్‌లను చట్టం ముందు నిలుపుతామని హెచ్చరించారు. పోలీసు, అటవీ శాఖలు సమన్వయంతో పనిచేసి అక్రమార్కుల ఆట కట్టించాలని ఆదేశించారు. ఎర్రచందనం అక్రమ రవాణా నిరోధానికి -మిగతా 5లో

## అణుశక్తిని ప్రజాహితానికే ఉపయోగిస్తామని చెప్పా



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

అణుశక్తిని భారత్ ప్రజాహితానికి మాత్రమే ఉపయోగిస్తుందని ఐరాస జనరల్ అసెంబ్లీలో స్పష్టంగా చెప్పినట్లు రాజమహేంద్రవరం ఎంపీ దగ్గుబాటి పురందేశ్వరి అన్నారు. బార్బడోస్‌లో జరిగిన కామన్వెల్త్ పార్లమెంటేరియన్ సదస్సు, ఐరాస సమావేశాలకు దేశం తరఫున వెళ్లిన ప్రతినిధి బృందానికి నాయకత్వ బాధ్యతలు చేపట్టడం అరుదైన గౌరవమని ఆమె పేర్కొన్నారు. అందుకు ప్రధాని మోదీ, పార్టీ అధ్యక్షుడు జేపీ నడ్డా, లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాలకు కృతజ్ఞతలు తెలిపారు. రాజమహేంద్రవరంలోని -మిగతా 5లో

## రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఛైర్మన్‌గా వైడీ రామారావు

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ ఛైర్మన్‌గా కాకినాడకు చెందిన వైడీ రామారావు




ఎన్నికయ్యారు. రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా పి.రామచంద్రరాజు (గుంటూరు), కోశాధికారిగా రాష్ట్ర మెడికల్ కౌన్సిల్ ఛైర్మన్ దగ్గుమాటి శ్రీహరిరావు (తిరుపతి) ఎన్నికయ్యారు. విజయవాడలోని రాష్ట్ర కార్యాలయంలో రెడ్‌క్రాస్ సొసైటీ నూతన పాలకవర్గ ఎన్నికలను -మిగతా 5లో

## చాయ్‌వాలా ప్రధాని అయ్యారంటే అది రాజ్యాంగం వల్లే: సీఎం చంద్రబాబు



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

బీఆర్ అంబేడ్కర్ అత్యున్నతమైన రాజ్యాంగం రూపొందించారని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. చాయ్‌వాలా దేశానికి ప్రధాని అయ్యారంటే అది మన రాజ్యాంగం వల్లేనని పేర్కొన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి 75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా మంగళగిరిలో ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రబాబు మాట్లాడుతూ.. "ఆర్థిక సంస్కరణలు దేశ దిశనే మార్చేశాయి. 2014లో 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న మనం ఇప్పుడు నాలుగో ఆర్థిక వ్యవస్థకు చేరాం. వచ్చే ఏడాది భారత్ ప్రపంచంలో మూడో, 2038 నాటికి రెండో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా కాబోతోంది. 2047 నాటికి భారత్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించాలన్నది లక్ష్యం. ప్రజాస్వామ్యం గాడి తప్పినప్పుడు న్యాయ వ్యవస్థే దాన్ని గాడిన పెడుతోంది. మీడియా రంగంలోనూ ఇటీవల చాలా మార్పులు వచ్చాయి. సోషల్ మీడియాలో ప్రతి ఒక్కరూ రైటరే.. ప్రతి ఒక్కరూ ఎడిటరే. సామాజిక మాధ్యమాలను వ్యక్తిత్వ హననానికి ఉపయోగించడం దురదృష్టకరం" అని చంద్రబాబు అన్నారు.

## కైలాసగిరిపై 50 అంతస్తుల ఐకానిక్ భవనం

(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

భోగాపురం విమానాశ్రయాన్ని కలిపే మాస్టర్‌ప్లాన్ రోడ్లను 6 నెలల్లో పూర్తి చేయాలని మంత్రి నారాయణ ఆదేశించారు. విశాఖలో అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించి మాట్లాడారు. వీఎంఆర్‌డీఏ చేపట్టిన 8 ఎంఐజీ ప్రాజెక్టులు, రోడ్లు, డ్రెయిన్లు, మౌలిక వసతులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కైలాసగిరిపై 50




అంతస్తుల ఐకానిక్ భవనం, కొత్తవలస వద్ద 120 ఎకరాల్లో థీమ్ బేస్డ్ సిటీ నిర్మిస్తున్నట్లు చెప్పారు. జూన్ నెలాఖరులోగా టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులకు అందిస్తామని వివరించారు. విశాఖ మాస్టర్‌ప్లాన్ డిజైన్‌ను నిర్దేశిత గడువులోగా పూర్తి చేస్తామని తెలిపారు.

## మరోసారి సీఎంగా నీతీశ్.. ప్రమాణస్వీకారం ఎప్పుడంటే?



(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 16)

ఎన్నికల ఫలితాల్లో ఎన్డీయే విజయం సాధించడంతో కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు కూటమి నేతలు చర్యలు చేపట్టారు. మరోసారి బిహార్ ముఖ్యమంత్రిగా నీతీశ్ కుమార్ కొనసాగుతారని కూటమి వర్గాలు పేర్కొన్నాయి. నవంబర్ 19 లేదా 20 తేదీలలో కొత్త ప్రభుత్వం కొలువు తీరే అవకాశం ఉన్నట్లు తెలిపాయి. ఇందుకు పట్నాలోని గాంధీ మైదానం వేదిక కానున్నట్లు తెలుస్తోంది. ఈ కార్యక్రమానికి ప్రధాని నరేంద్ర మోదీ, భాజపా పాలిత రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్ర మంత్రులు హాజరయ్యే అవకాశం ఉంది. ముఖ్యమంత్రి ప్రమాణ స్వీకార కార్యక్రమం కోసం గాంధీ మైదానంలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి.బిహార్ అసెంబ్లీ ఎన్నికల ఫలితాలను ఎన్నికల సంఘం ఆదివారం గవర్నర్ రాజేంద్ర అర్లేకర్‌కు సమర్పించనుందని.. ఆ తర్వాత కొత్త అసెంబ్లీ ఏర్పాటుకు నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు సంబంధిత వర్గాలు పేర్కొన్నాయి. ప్రమాణస్వీకారానికి 19 లేదా 20లలో ఏ తేదీని నిర్ణయిస్తారనే విషయం ప్రధాని నరేంద్ర మోదీ షెడ్యూల్‌పై ఆధారపడి ఉంటుందని తెలిపాయి. సోమవారం జరగనున్న మంత్రివర్గ సమావేశంలో అసెంబ్లీ రద్దుకు ఆమోదం తెలిపే అవకాశమున్నట్లు తెలుస్తోంది. ఈ తీర్మానాన్ని ఆమోదించిన తర్వాత నీతీశ్ తన రాజీనామాను గవర్నర్‌కు -మిగతా 5లో

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?: జగన్ విమర్శలు

### ఏపీ ప్రభుత్వ ఆర్థిక విధానాలపై వైసీపీ అధినేత జగన్ విమర్శ
### పెరుగుతున్న అప్పులు, పడిపోతున్న మూలధన వ్యయంపై ఆందోళన



(షణ్ముఖ వెలుగు, అమరావతి,నవంబర్ 16)

వైసీపీ అధినేత జగన్... సీఎం చంద్రబాబు నేతృత్వంలోని టీడీపీ కూటమి ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. రాష్ట్ర ఆర్థిక నిర్వహణ పూర్తిగా విఫలమైందని, ఆదాయం పడిపోతూ అప్పులు భారీగా పెరుగుతున్నాయని ఆరోపించారు. కాగ్ విడుదల చేసిన తాజా గణాంకాలను ఉటంకిస్తూ ఆయన ట్వీట్ చేశారు. "2025-26 -మిగతా 5లో

## రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,నవంబర్ 16)

ప్రాథమిక హక్కులకు భంగం కలిగితే కోర్టులను ఆశ్రయించే హక్కు రాజ్యాంగం కల్పించిందని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు. భారత రాజ్యాంగం అమల్లోకి వచ్చి



75 ఏళ్లు పూర్తయిన సందర్భంగా ఏపీ హైకోర్టు న్యాయవాదుల ఆధ్వర్యంలో మంగళగిరిలో కార్యక్రమం నిర్వహించారు. దీనికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు."సాంఘిక ఆర్థిక న్యాయ సాధన కోసం రాజ్యాంగంలో ఆదేశిక సూత్రాలను పొందుపరిచారు. రాజ్యాంగాన్ని రాజ్యాంగ సభకు అప్పగిస్తూ డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ చేసిన ప్రసంగం.. ప్రతి న్యాయవాదికి కంఠోపాఠం కావాలి. రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా చూడలేదు. కాలానుగుణంగా మార్పులు అవసరమనే భావించారు. అంశం ప్రాధాన్యతను బట్టి సవరణ విధానాలను పొందుపరిచారు. -మిగతా 5లో

# అలుపెరుగని ఆలుమగలు

## ప్రతి కష్టంలోనూ కందులకు అండగా భార్య వసంతలక్ష్మి

## రోడ్డు ప్రమాదం తర్వాత ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్న ఎమ్మెల్యే కందుల

## అర్థనారీశ్వరికి నిర్వచనంలా కందుల సతీమణి

## నేడు అట్టహాసంగా ఎమ్మెల్యే కందుల 56వ జన్మదిన వేడుకలు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం, నవంబర్ 16)**

ఈ రోజుల్లో భార్యభర్తలు అన్యోన్యంగా ఉండడమంటే అంత ఆషామాషీ కాదు....ప్రస్తుతం మొబైల్ ప్రపంచం స్పీడందుకున్న ఈ తరుణంలో భర్తకు విలువిచ్చే భార్యలు దొరకడం అంత సాధారణం కాదు....స్థాయి పెరిగే కొద్ది భార్యలు భర్తలు మాటలు వినే పరిస్థితి కరువవుతుంది. తన ఇష్టాలకు మాత్రమే ప్రాధాన్యత ఇచ్చే పరిస్థితులు వచ్చేశాయి. భర్తకు విలువిచ్చే రోజులు తగ్గుముఖం పట్టాయి. ఇటువంటి ఈ తరుణంలో శివుడిలో సగ భాగమైన పార్వతి దేవి ఏ విధంగా పురాణాల్లో అర్థనారీశ్వరిగా కీర్తించబడ్డారో ఆ విధంగానే భర్త కష్టసుఖాల్లో ఎళ్ళ వేళలా అండగా ఉంటూ ధైర్యం చెబుతున్న మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మిలు ప్రజల కష్టాలను తెలుసుకుంటూ అలుపెరుగని ఆలుమగలుగా నియోజకవర్గంలో విస్తృత పర్యటనలు చేస్తూ ఎన్నికల్లో తమకు అండగా నిలిచిన ప్రజలకు బాసటగా నిలుస్తూ అందరి మన్ననలు అందుకుంటున్నారు. గత ఏడాది మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి రోడ్డు ప్రమాదంలో దాదాపు మృత్యువు అంచు వరకు వెళ్ళారు. ఆయన ప్రజలకు సేవ చేయాలని భగవంతుడు తలచి ఆయనను పెద్ద ప్రమాద గండం నుంచి తప్పించి ప్రజల ముందు ఎమ్మెల్యేగా నిలిపారు. ఎమ్మెల్యే అయిన నాటి నుంచి ఆయన అవిశ్రాంత శ్రామికుడిలా ప్రజల సమస్యల పరిష్కారానికి అను నిత్యం పూనుకుంటున్నారు. ఆయనకు తోడుగా కుటుంబమంతా ముందుండి నడిపిస్తుంది. యువగళం పాదయత్రం సమయంలో తన కుమార్తె భవ్య నందిని తండ్రికి అండగా నిలిచి పాదయాత్ర ఆసాంతం కొనసాగి ఐటి మంత్రి నారా లోకేష్ నుంచి ప్రశంసలు అందుకుంది. తండ్రికి తగ్గ తనయగా పేరు తెచ్చుకుంది. ఇక కుమారుడు, యువ నాయకుడు కందుల విగ్నేష్‌రెడ్డి కూడా (తరువాయి 4లో...)

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# రూ.6.90 కోట్లతో 20 కమ్యూనిటీ హాళ్లు

## అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మాణాలు

## యువత భవిష్యత్తు కోసం ముఖ్యమంత్రి పోరాటం

## కొప్పెరపాడులో బీసీ కమ్యూనిటీ హాలు ప్రారంభించిన మంత్రి గొట్టిపాటి



**(షణ్ముఖ వెలుగు, అద్దంకి, నవంబర్ 16)**

ప్రజలకు ఎటువంటి ఇబ్బం దులూ లేకుండా, అన్ని వర్గాల వారికీ కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం చేపడుతున్నట్లు ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. అద్దంకి నియోజకవర్గం, జే.పంగలూరు మండలంలోని టి.కొప్పెరపాడు గ్రామంలో నిర్మాణం పూర్తయిన బీసీ వడ్డెర కమ్యూనిటీ హాలును, గోకులం షెడ్డును ఆదివారం నాడు మంత్రి గొట్టిపాటి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా రూ.6.90 కోట్ల వ్యయంతో 20 కమ్యూనిటీ హాళ్ల నిర్మాణం ప్రారంభించినట్లు వివరించారు. ఇందులో తొలుతగా నిర్మాణం పూర్తి చేసుకున్న వడ్డెర కమ్యూనిటీ హాలును అతి తక్కువ సమయంలో నాణ్యతగా నిర్మించారని కితాబునిచ్చారు. కమ్యూనిటీ హాళ్లను వివిధ కార్పొరేట్ సంస్థలతో పాటు పరిశ్రమల యాజమాన్యాలు, (తరువాయి 4లో...)





# అలుపెరుగని ఆలుమగలు







తమ కుటుంబాన్ని నమ్ముకుని తమకు నమ్మకంగా పని చేసిన నాయకులు, కార్యకర్తలను వదిలిపెట్టకుండా వారికి న్యాయం చేసేందుకు అనుక్షణం పరితపిస్తున్నారు. విదేశాల్లో చదువుకుంటున్నప్పటికీ తమ కుటుంబాన్ని నమ్ముకున్న వారికి అండగా నిలవడంతో పాటు తండ్రికి తోడుగా నిలుస్తున్నాడు. రోడ్డు ప్రమాదం తర్వాత కొంత ఆరోగ్య సమస్యలు తలెత్తడంతో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కొంత నియోజకవర్గానికి దూరంగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. అయితే ఎమ్మెల్యే కందల నారాయణరెడ్డి సతీమణి కందుల వసంతలక్ష్మి, కుమారుడు కందుల విగ్నేష్‌రెడ్డిలు ఆ బాధ్యతను వారి భుజాన వేసుకుని ప్రజల సమస్యల పరిష్కారానికి వారి వంతు కృషి చేస్తున్నారు. కందుల వసంతలక్ష్మి గత ఆరు నెలలుగా ప్రతి గ్రామంలో పర్యటించి ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ చెక్కులను నేరుగా లబ్ధిదారుల ఇళ్ళ వద్దకు వెళ్ళి ఇవ్వడంతో పాటు వారితో అన్యోన్యంగా పలుకరిస్తూ వారి యోగక్షేమాలు అడిగి తెలుసుకుంటున్నారు. ఇక వారంతా తమ ఇంటి ఆడబిడ్డ తమ ఇంటికి వచ్చినట్లుగా భావించి కందుల కుటుంబాన్ని అక్కున చేర్చుకుంటున్నారు. ఇలా కుటుంబంలో ప్రతి ఒక్కరూ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డికి అండగా నిలుస్తూ నూతన రాజకీయాలకు నాంది పలుకుతున్నారు. సాధారణంగా ఎన్నికల సమయంలో మాత్రమే కుటుంబమంతా నియోజకవర్గ పర్యటన చేయం చూస్తుంటాం. కాని ఎమ్మెల్యే కందుల కుటుంబం మాత్రం ఎన్నికలు ముగిసిన తర్వాత కూడా ప్రజల కష్టాలు తీర్చేందుకు ప్రజల ఇండ్ల వద్దకు వచ్చి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారంటే ప్రజల పట్ల కందుల కుటుంబానికున్న ప్రేమ, అభిమానం ఏ పాటిదో అర్థం చేసుకోవచ్చు. అటువంటి ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి నేడు 55 వసంతాలు పూర్తి చేసుకుని 56వ వసంతంలోకి అడుగిడుతున్న తరుణంలో నియోజకవర్గ వ్యాప్తంగా భారీగా జన్మదిన వేడుకలు నిర్వహించేందుకు నాయకులు, కార్యకర్తలు సిద్ధమయ్యారు. భారీగా నియోజకవర్గంలో మునుపెన్నడూ లేని విధంగా సుమారు 6 కటౌట్‌లు ఏర్పాటు చేశారు. కటౌట్‌ల ఏర్పాటుకు పొదిలి పట్టణ తెలుగుయువత అధ్యక్షుడు షేక్ కాలేషా తొలి సారిగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కుమారుడు యువ నేత కందుల విగ్నేష్‌రెడ్డికి 25 అడుగుల భారీ కటౌట్ కట్టి పొదిలిలో కటౌట్‌ల సాంప్రదాయానికి శ్రీకారం చుట్టారు. నేడు జరగనున్న ఎమ్మెల్యే కందుల జన్మదినం సందర్భంగా నియోజకవర్గం వ్యాప్తంగా 6 భారీ కటౌట్‌లను ఏర్పాటు చేయడం అందరినీ ఆకర్షించింది....

# రూ.6.90 కోట్లతో 20 కమ్యూనిటీ హాళ్లు అందరికీ అందుబాటులో ఉండేలా నిర్మాణాలు



దాతలు తమ సిఎస్ఆర్ నిధులతో నిర్మిస్తున్నామని మంత్రి తెలిపారు. సీఎస్ఆర్ నిధులతో మరిన్ని అభివృద్ధి పనులు చేయడానికి ముందకు వస్తున్న వారందరికీ కృతజ్ఞతలు తెలిపారు. కొప్పెరపాడు కమ్యూనిటీ హాలు నిర్మాణానికి విద్యుత్ సంస్థల నుంచి రూ.20 లక్షల సీఎస్ఆర్ నిధులను అందజేసిందని విషయాన్ని మంత్రి గొట్టిపాటి వివరించారు. ఊరిలో ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కమ్యూనిటీ హాళ్లను నిర్మించాలని మంత్రి గొట్టిపాటి అధికారులకు సూచించారు. ఊరి బయట నిర్మిస్తే ఎవరికీ ఉపయోగం ఉండదన్నారు. జే.పంగలూరు మండలంలో రూ.40 లక్షలతో నిర్మిస్తున్న కొండమూరు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న కొండమంజులూరు కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న పంగలూరు బీసీ యాదవ కాలనీ కమ్యూనిటీ హాలు, రూ.20 లక్షలతో నిర్మిస్తున్న తక్కెళ్లపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న బూధవాడ ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న అలవలపాడు ముస్లిం కమ్యూనిటీ హాలు నిర్మాణాలను వేగవంతం చేయాలని మంత్రి గొట్టిపాటి సూచించారు. సంతమాగులూరు మండలంలో రూ.9.5 లక్షలతో నిర్మిస్తున్న ఏల్చూరు కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కొమ్మాలపాడు కాపు కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కామేపల్లి ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.50 లక్షలతో నిర్మిస్తున్న కుందుర్రు బీసీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న పరిటాలవారి పాలెం బీసీ కమ్యూనిటీ హాలుతో పాటు బల్లి కురవ మండంలో రూ.50 లక్షలతో నిర్మిస్తున్న వైదన ముస్లిం కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న కొమ్మినేని వారి పాలెం ఎస్సీ కమ్యూనిటీ హాలు నిర్మాణాలను సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. వీటితో పాటు కొరిశపాడు మండలంలో రూ.20 లక్షలతో నిర్మాణం చేపట్టిన రావినూతల ఎస్సీ కాలనీ కమ్యూనిటీ హాలు, రూ.30 లక్షలతో నిర్మిస్తున్న ప్రాసంగులపాడు ఎస్సీ కమ్యూనిటీ హాలు, రూ.25 లక్షలతో నిర్మాణం చేపట్టిన ఎస్టీ కమ్యూనిటీ హాళ్లను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు.

**యువతకు రాష్ట్రంలోనే ఉద్యోగాలు...**

ఆంధ్రప్రదేశ్ ను అన్ని రంగాల్లోనూ ముందుకు తీసుకెళ్లి యువతకు బంగారు భవిష్యత్తును ఇచ్చేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఈ సందర్భంగా ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ స్పష్టం చేశారు. తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు ధీటుగా ఆంధ్రప్రదేశ్ ను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తున్నారని తెలిపారు. విశాఖలో జరిగిన సీఐఐ భాగస్వామ్య సదస్సులో ఎంతో మంది ఒప్పందాలు చేసుకున్నారన్నారు. రాబోయే రోజుల్లో రాష్ట్రానికి ఎన్నో పరిశ్రమలు రాబోతున్నాయని మంత్రి చెప్పారు. ఆంధ్రప్రదేశ్ యువత ఇకపై ఉద్యోగాల కోసం తమిళనాడు, కర్ణాటక వంటి పక్క రాష్ట్రాలకు వెళ్లాల్సిన అవసరం ఉండదన్నారు. ఆంధ్రప్రదేశ్ లోనే ఉద్యోగాలు లభిస్తాయని ఆయన చెప్పారు. వైసీపీ ప్రభుత్వం ప్రజలను అన్ని విధాలా ఇబ్బందులకు గురి చేసిందని మంత్రి గొట్టిపాటి విమర్శించారు. భర్తలు చనిపోయిన వారి భార్యల వితంతు పెన్షన్లను కూడా నిలిపి వేసి అన్యాయం చేసిందన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తరువాత ఒకేసారి లక్షన్నర మంది వితంతువులకు పెన్షన్లు అందజేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. అదే విధంగా దాదాపు రూ.33 వేల కోట్లను పెన్షన్ల కోసం ఖర్చు చేస్తున్న రాష్ట్రం, దేశంలో ఆంధ్రప్రదేశ్ ఒక్కటే అన్నారు. అర్హులైన అందరికీ పెన్షన్లు అందజేస్తామని మంత్రి గొట్టిపాటి హామీ ఇచ్చారు. స్థానికుల విజ్ఞప్తి మేరకు టి.కొప్పెరపాడులో సబ్ స్టేషన్ నిర్మాణం కోసం ఇప్పటికే రూ.4.50 కోట్ల నిధులు కేటాయించినట్లు మంత్రి తెలిపారు. ఆరు నెలల్లో సబ్ స్టేషన్ నిర్మాణం పూర్తవుతుందని చెప్పిన ఆయన, అనంతరం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు విద్యుత్ ఇబ్బందులు ఉండవని పేర్కొన్నారు. అదే విధంగా రెండు గుళ్లకు కూడా దూప, దీప నైవేద్య పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. మోటుపల్లి నుంచి కుంద వరకు ఉన్న రోడ్డును జాతీయ రహదారిలో కలిపేందుకు కేంద్రానికి విజ్ఞప్తి పంపినట్లు తెలిపారు. ప్రభుత్వ పథకాలను అర్హులైన లబ్ధిదారులు అందరూ వినియోగించుకోవాలని ఆయన సూచించారు. అనంతరం బల్లికురవ మండల పరిధిలోని ముక్తేశ్వరం మేజర్ కాలువ పూడిక తీత పనులను మంత్రి పరిశీలించారు. చివరి ఎకరానికి కూడా సజావుగా నీరు పారేలా చూడాలన్నారు. రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

**టీ కొట్టు వద్దే సమస్యల పరిష్కారం...**

జే పంగలూరు మండలం రామకూరు వద్ద ప్రజలతో కలసి టీ తాగిన మంత్రి గొట్టిపాటి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. తమ దృష్టికి తీసుకొచ్చిన గ్రీవెన్స్ కు సంబంధించి వెంటనే పరిష్కారం చూపాలని ఈ సందర్భంగా అధికారులకు ఆయన ఆదేశాలు జారీ చేశారు. రామకూరు గ్రామంలో విద్యుత్ ప్రమాదంలో మరణించిన మహ్మద్ వలి కుటుంబ సభ్యులను కలిసి తన సానుభూతి తెలిపారు. ఇటీవల విద్యుత్ ప్రమాదంలో గాయపడిన అదే గ్రామానికి చెందిన దొడ్డక శ్రీను కుమారుడు చిన్నారి అభిరామ్ ను పరామర్శించారు. అదే విధంగా కాలుకు శస్త్ర చికిత్స





చేయించుకున్న మస్తాన్ రావుకు మంత్రి గొట్టిపాటి ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులతో పాటు కూటమి నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మొదటి పేజీ తరువాయి

## ప్రమాణాలున్న పంటలకు హామీ

యాప్‌లు, డ్రోన్లతో పంటల సాగులో వివిధ దశల్ని ట్రాక్ చేసే అవకాశం వచ్చిందని ఏన్షియంట్ ఇండియా గ్రూప్ ఏజీ ఆస్త్రా లలిత్ బజాజ్ పేర్కొన్నారు. డిజిటల్ టూల్స్, ఆర్థిక మద్దతు, శిక్షణతో కూడిన ఫైనాన్స్ ప్లస్ విధానం అమలు చేస్తున్నామని ఐఎఫ్ఏడీ కంట్రీ డైరెక్టర్ మార్క్ డిసౌజా పేర్కొన్నారు.

## అణుశక్తిని ప్రజాహితానికే ఉపయోగిస్తామని చెప్పా

భాజపా కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. విశాఖపట్నంలో జరుగుతున్న సీఐఐ భాగస్వామ్య సదస్సుతో రాష్ట్రానికి ఎంతో మేలు చేకూరుతుందని పేర్కొన్నారు. గూగుల్ భారీ పెట్టుబడితో విశాఖకు వచ్చినందున పెట్టుబడులకు పునాది పడినట్లేనన్నారు. వైకాపా పాలనలో పెట్టుబడి పెట్టిన వాళ్లంతా వెనక్కి వెళ్లిపోతే, ఇప్పుడు అనేక మంది ముందుకొస్తున్నారని పురందేశ్వరి గుర్తుచేశారు.

## రెడ్‌క్రాస్ సొసైటీ రాష్ట్ర శాఖ చైర్మన్‌గా వైడీ రామారావు

నిర్వహించారు. 22 జిల్లాల నుంచి వచ్చిన రాష్ట్ర మేనేజింగ్ కమిటీ సభ్యులు.. నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు రెడ్‌క్రాస్ ముఖ్య కార్యదర్శి, కార్యనిర్వాహక అధికారి ఏకే ఫరిడా తెలిపారు. నూతన సభ్యులతో ఆయన ప్రమాణ స్వీకారం చేయించారు. వీరు మూడేళ్లు పదవిలో కొనసాగనున్నారు. దేశంలోనే అత్యుత్తమ సేవలు అందించి ఏపీ రెడ్‌క్రాస్ సొసైటీని అగ్రస్థానంలో నిలిపేందుకు కృషి చేస్తామని రామారావు తెలిపారు.

## మరోసారి సీఎంగా నీతీశ్.. ప్రమాణస్వీకారం ఎప్పుడంటే?

సమర్పిస్తారు. తద్వారా కొత్త ప్రభుత్వ ఏర్పాటుకు చర్యలు ప్రారంభమవుతాయి.

**మంత్రివర్గంలో సింహభాగం భాజపాకు..** కొత్త ప్రభుత్వంలో మంత్రివర్గ కూర్పు కోసం కేంద్రమంత్రి అమిత్‌షాతో కూటమి నేతలు శనివారం సమావేశమైనట్లు తెలుస్తోంది. మంత్రివర్గంలో భాజపాకు సింహభాగం వాటా దక్కే అవకాశం ఉన్నట్లు కూటమి వర్గాలు పేర్కొన్నాయి. తర్వాతి స్థానంలో జేడీయూ ఇతర పార్టీలు ఉన్నాయి. కేంద్ర మంత్రి చిరాగ్ పాసవాన్ నేతృత్వంలోని లోక్ జనశక్తి పార్టీ (రాం విలాస్)కి మూడు మంత్రి పదవులు ఇవ్వనున్నట్లు సమాచారం.

## ఏపీ అభివృద్ధి అంతా డొల్ల... చంద్రబాబు విజన్ ఇదేనా?: జగన్ విమర్శలు

ఆర్థిక సంవత్సరం మొదటి అర్ధభాగానికి కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్ (కాగ్) విడుదల చేసిన గణాంకాలు రాష్ట్ర ప్రభుత్వ ఆదాయంలో చాలా నిరుత్సాహకరమైన వృద్ధిని వెల్లడిస్తున్నాయి. తాము అధికారంలోకి వస్తే రాష్ట్ర ప్రభుత్వ ఆదాయాలు వేగంగా పెరుగుతాయని టీడీపీ, జనసేన ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన హామీలకు ఇది పూర్తి విరుద్ధంగా ఉంది.

టీడీపీ కూటమి ప్రభుత్వ ఆర్థిక పనితీరును ఒక్కసారి పరిశీలిస్తే వారి వైఫల్యాలు స్పష్టంగా కనిపిస్తాయి. 2025-26 ఆర్థిక సంవత్సరం మొదటి ఆరు నెలల్లో, రాష్ట్ర సొంత పన్నుల ఆదాయంలో గతేడాదితో పోలిస్తే కేవలం 7.03 శాతం వృద్ధి మాత్రమే నమోదైంది. జీఎస్‌టీ, అమ్మకం పన్ను వసూళ్లు వినియోగానికి అద్దం పడతాయి. ఈ రెండింటి ద్వారా వచ్చిన మొత్తం ఆదాయం గతేడాది ఇదే సమయంతో పోలిస్తే కేవలం 2.85 శాతం మాత్రమే పెరిగింది.

గత రెండేళ్ల (2023-24 నుంచి 2025-26) మొదటి అర్ధభాగంలో రాష్ట్ర సొంత పన్ను రాబడి వార్షిక వృద్ధి రేటు కేవలం 2.75 శాతంగా ఉంది. ఇది మరింత ఆందోళన కలిగించే విషయం. అయినా, రాష్ట్రం అద్భుతమైన ఆర్థిక వృద్ధిని సాధిస్తోందని చంద్రబాబు ప్రజలను నమ్మించే ప్రయత్నం చేస్తున్నారు. 2024-25లో 12.02 శాతం, 2025-26లో 17.1 శాతం జీఎస్‌డీపీ వృద్ధిని లక్ష్యంగా పెట్టుకున్నామని వారు చెబుతున్నారు. ఈ స్థాయిలో వృద్ధి ఉంటే పన్నుల రాబడి కూడా 12 శాతం నుంచి 15 శాతం వరకు పెరగాలి. కానీ వాస్తవ వృద్ధి కేవలం 2.75 శాతం మాత్రమే. మరోవైపు, మూలధన వ్యయం గత రెండేళ్లలో మైనస్ 16 శాతం వార్షిక వృద్ధి రేటుతో క్షీణించడం మరింత బాధాకరం. 2019-24 మధ్య ఐదేళ్లలో రాష్ట్ర సొంత పన్ను రాబడి ఏటా సగటున 9.87 శాతం పెరిగింది. జీఎస్‌డీపీ వృద్ధి 10.23 శాతంగా నమోదైంది. ఆ గణాంకాలకు, ఇప్పటి వృద్ధికి పొంతన లేదు. మరి ఇంత తక్కువ రాబడి వృద్ధితో రాష్ట్రం వేగంగా అభివృద్ధి చెందుతోందని చంద్రబాబు ఎలా చెప్పగలరు?

ఈ ప్రభుత్వ హయాంలో వేగంగా దూసుకుపోతున్నది ఒక్క అప్పుల విషయంలోనే. ఇప్పటివరకు టీడీపీ కూటమి ప్రభుత్వం రూ. 2,06,959 కోట్లను అప్పుగా తీసుకుంది లేదా ఒప్పందాలు చేసుకుంది. ఇది గత ప్రభుత్వం ఐదేళ్లలో చేసిన అప్పులో 62 శాతం అని గణాంకాలు చెబుతున్నాయి" అని జగన్ తన ట్వీట్ లో వివరించారు.

## రాజ్యాంగాన్ని అంబేడ్కర్ ఓ స్థిర పత్రంగా భావించలేదు: సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్

కొన్ని అంశాల్లో సవరణ సులభం.. కొన్ని అంశాల్లో చాలా కఠినం. రాజ్యాంగం అమల్లోకి వచ్చిన మరుసటి ఏడాదే రిజర్వేషన్ల అంశంపై మొదటి సవరణ చేసుకున్నాం. రాజ్యాంగ సవరణ అంశంపై కేంద్రానికి, సుప్రీంకోర్టుకు మొదట్లో కొంత ఘర్షణ వాతావరణం ఏర్పడింది. కేశవానంద భారతి కేసులో రాజ్యాంగం మౌలిక స్వరూపాన్ని సవరించరాదని సుప్రీంకోర్టు చెప్పింది. 1975 వరకు ఆదేశిక సూత్రాల కంటే ప్రాథమిక హక్కులకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది. కేశవానంద భారతి కేసు తర్వాత ప్రాథమిక హక్కులతో పాటు ఆదేశిక సూత్రాలకూ సమ ప్రాధాన్యం దక్కింది.

ఎస్సీ వర్గీకరణకు అనుకూలంగా గతేడాది ఏడుగురు జడ్జిల సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు ఇచ్చింది. ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లలోనూ క్రిమీలేయర్ విధానం ఉండాలన్నది నా అభిప్రాయం. పని ప్రదేశాల్లో మహిళలపై వివక్ష ఉండరాదని విశాఖ కేసు తీర్పులో సర్వోన్నత న్యాయస్థానం తీర్పు ఇచ్చింది. కొన్నేళ్లుగా మహిళలు న్యాయ విద్యలో బాగా రాణిస్తున్నారు. రాజ్యాంగం కల్పించిన హక్కుల పట్ల ప్రజలకు అవగాహన ఉండాలి" అని సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ అన్నారు.

## ఎర్రచందనం స్మగ్లింగ్‌పై పవన్ ఉక్కుపాదం

సాంకేతికతను పూర్తిస్థాయిలో వినియోగించుకోవాలని పవన్ సూచించారు. స్మగ్లింగ్ జరిగే మార్గాల్లో థర్మల్ డ్రోన్లు, సీసీ కెమెరాలతో నిరంతర నిఘా ఏర్పాటు చేయాలని, చెక్ పోస్టులను పటిష్టం చేయాలని ఆదేశించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత కేంద్ర ప్రభుత్వ సహకారంతో నేపాల్, ఇతర రాష్ట్రాల్లో పట్టుబడిన వందలాది టన్నుల ఎర్రచందనాన్ని వెనక్కి తెచ్చే ప్రక్రియ వేగవంతం చేశామని తెలిపారు. అటవీ సిబ్బంది ఎర్రచందనం సంరక్షణను ఒక సంకల్పంగా తీసుకోవాలని, సమాచారం చేరవేసే ఇంటి దొంగలను గుర్తించి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## భూ పంపిణీ ద్వారా మాత్రమే పేదరిక నిర్మూలన జరుగుతుంది



**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, నవంబర్ 16)**

భూమిలేని నిరుపేదలకు వ్యవసాయ భూములు ప్రభుత్వం పంపిణీ చేయడం ద్వారా పేదరిక నిర్మూలన జరుగుతుందని ఆంధ్ర ప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బడుగు వెంకటేశ్వర్లు పేర్కొన్నారు. మండలంలోని హాజీపురం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం గ్రామ కమిటీ సమావేశం మల్లెల ఇజ్రాయిల్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ ప్రభుత్వానికి పైసా ఖర్చు లేకుండా పేదరిక నిర్మూలన జరిగే ఏకైక మార్గం ఊపందిని మాత్రమే తెలిపారు. ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నప్పటికీ అవి తాత్కాలిక ప్రయోజనాలు మాత్రం నెరవేరుస్తాయి తప్ప శాశ్వత పరిష్కారం చూపలేమన్నారు. వెలుగొండ ప్రాజెక్టు పూర్తయి గ్రామీణ ప్రాంతాల్లో పేదలందరి చేతుల్లో వ్యవసాయ భూమి ఉంటే వలసలు నివారణ చేయటంతోపాటు ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా కల్పించేది భూమి మాత్రమే అన్నారు. ఇలాంటి బోధ సమస్యను ప్రభుత్వం పట్టించుకోవటం లేదని, కంపెనీలకు, కార్పొరేట్, వ్యాపార సంస్థలకు మాత్రం వందలాది ఎకరాల పంపిణీకి సిద్ధం చేస్తుందన్నారు ఇది ఎవరి ప్రయోజనం కోసం జరుగుతుందో ప్రజలు ఆలోచించాల్సిన అవసరం ఉందన్నారు. గ్రామంలో ఉన్నటువంటి బినామీ పట్టాలను రద్దుచేసి పేదలకు పంపిణీ చేస్తామన్న ప్రభుత్వ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ ఈ కార్యక్రమంలో పత్తి ప్రకాష్, దంతల సామేలు, ప్రేమ్ కుమార్, మల్లెల యోహాన్, ఆంద్రీ, తదితరులు పాల్గొన్నారు.




# గంగమ్మతల్లికి జలహారతి పట్టిన ఎమ్మెల్యే కందుల




(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 16)

ఇటీవల కురిసిన వర్షాలకు మార్కాపురం చెరువు పూర్తిగా నిండి రెండు అలుగులు పారుతున్న సందర్భంగా అదివారం మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అలుగు వద్ద గంగమ్మ తల్లికి ప్రత్యేక పూజలు నిర్వహించి జల హారతి ఇచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా సంవత్సరాల తర్వాత చెరువు అలుగు ప్రవహించటం సంతోషకరంగా ఉందన్నారు. దీంతో ఈ చెరువు కిందనున్న బోడపాడు చెరువును పూర్తిగా నీటితో నింపడానికి అవకాశం ఏర్పడిందన్నారు. రెండు అలుగులలో ఒక అలుగును మూసివేసి తద్వారా బోడపాడు చెరువును పూర్తిగా నీటితో నింపుతామని తెలిపారు. దీంతో ఈ ప్రాంతంలో డిప్ బోర్లు నీటితో రీఛార్జ్ అవుతాయని, ఇది ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్, బిజెపి నియోజకవర్గ ఇన్ఛార్జి పి వి కృష్ణారావు, మార్కాపురం మార్కెట్ యార్డు చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, జనసేన జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, జిల్లా సంయుక్త కార్యదర్శి ఎన్.వి సురేష్, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు విజయరావు నరసింహారావు, పిన్నెబోయిన శ్రీనివాసులు, ఉమ్మడి రవీంద్ర, కంబం వెంకట రమణ, పిచ్చయ్య, శివ సింగ్, ఫణీంద్ర, ఏలిశెట్టి భరత్, మైనార్టీ కార్పొరేషన్ డైరక్టర్, జనసేన నాయకులు సయ్యద్ సాధిక్, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, పాల్గొన్నారు.









# బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన సమారాధన

(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 16)

బిసి ఐక్య వేదిక ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా కార్తీక వన సమారాధన వేడుకలు జరిగాయి. పట్టణంలోని శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నందు జరిగిన ఈ కార్యక్రమంలో అన్ని కుల సంఘాల నాయకులు, ప్రజలు విరివిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఐక్యవేదిక నాయకులు మాట్లాడుతూ విద్యాభివృద్ధితోనే బీసీలు అన్ని రంగాలలో ఎదగాలని, త్వరలో బీసీ భవన్ ఏర్పాటుకు అందరూ కలిసికట్టుగా కృషి చేసుకుందామని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ఐక్యవేదిక బిసి నాయకులు పల్లా మాలకొండయ్య, నాగ పాతూరు, మున్సిపల్ చైర్మెన్ అబ్దుల్ గఫూర్, కూరకు వెంకటేశ్వర్లు, పెన్నా వెంకటేశ్వర్లు, దేపూరి వెంకటేశ్వర్లు, రామనబోయిన శ్రీను, చింతలపూడి తిరుపాలు, ఉప్పలపాటి కొండయ్య, ఆవుల మండలం వెంకటేశ్వర్లు, బొప్పరాజు సుబ్బారావు, షేక్ బారాయిమామ్, ఇండ్ల కోటేశ్వరరావు, చింతలపూడి వెంకటేశ్వర్లు, పొట్టేళ్ల మాలకొండయ్య, కనిగిరి మనోహర్‌రావు, నూనె రామచంద్రయ్య, కొమ్మిరెడ్డి కొండయ్య, డివి నారాయణ, బత్తుల శ్రీను, నాగులూరి ప్రమీల, మాజీ ఎంపిటిసి షేక్ నాయబ్ రసూల్, మితికల శ్రీను యాదవ్, ఇరపని సుబ్బారావు, గడ్డి నరసింహం, వీర నరసింహ, చెరుకూరి నరసింహారావు, తదితరులు పాల్గొన్నారు.



# కిట్స్ ఈసీఈ విభాగానికి గర్వకారణం డాక్టర్ దివ్వెళ్ల సత్యనారాయణ

### పిహెచ్‌డి సాధనకు ఘన సన్మానం

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, నవంబర్ 16)



మార్కాపురంలోని కృష్ణ చైతన్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ (కిట్స్) ఈసీఈ విభాగానికి చెందిన డాక్టర్ దివ్వెళ్ల సత్యనారాయణ జేఎస్ యూనివర్సిటీ, ఫిరోజాబాద్ నుండి పిహెచ్‌డి పట్టా సాధించారు. ఈ సందర్భంగా సంస్థ సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య ఆధ్వర్యంలో నిర్వహణ బృందం ఆదివారం ఘన సన్మానించారు. ఈసీఈ విభాగ అధ్యాపకులు, విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఆయన విజయాన్ని అభినందించారు.

**విభాగ అభివృద్ధిలో కీలక పాత్ర**

**నిర్వహణ ప్రశంసలు**

డాక్టర్ సత్యనారాయణ ఈసీఈ విభాగంలో బోధన, పర్యవేక్షణ, ప్రాజెక్ట్ మార్గదర్శనం, ప్రయోగశాల అభివృద్ధి వంటి రంగాల్లో నిరంతరం నాణ్యతను చూపుతూ పనిచేస్తున్నారు. విద్యార్థుల్లో పరిశోధనా దృక్పథం పెంచడంలో ఆయన చేసిన కృషిని నిర్వహణ ప్రత్యేకంగా గుర్తించింది. సెక్రటరీ, కరస్పాండెంట్ అన్నా కృష్ణ చైతన్య మాట్లాడుతూ మా అధ్యాపకులు ఉన్నత విద్యను కొనసాగిస్తూ సంస్థ స్థాయిని పెంచడంలో ముందుండటం ప్రశంసనీయమన్నారు. డాక్టర్ సత్యనారాయణ పిహెచ్‌డి సాధన ఈసీఈ విభాగానికి అదనపు బలమన్నారు. ఆయన సేవలు విద్యార్థులకు, సంస్థకు మరింత విలువను తీసుకురావడం ఖాయమన్నారు. ఈసీఈ విభాగాధిపతి అన్నా రంగనాయకులు విభాగ తరపున ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ సత్యనారాయణ తమ విభాగానికి నిత్యం బలమన్నారు. బోధనలో కృషి, విద్యార్థుల పై శ్రద్ధ, అకడమిక్ కార్యకలాపాల్లో పాల్గొనడం, ఇవన్నీ విభాగ స్థాయిని పెంచాయన్నారు. పిహెచ్‌డి పూర్తిచేయడం ఆయన పట్టుదల, క్రమశిక్షణ, నిరంతర కృషికి నిదర్శనమన్నారు. అదేవిధంగా, రాబోయే పరిశోధనలలో కూడా ఆయన నుండి మరింత దిగ్విజయాలు ఆశిస్తున్నామని తెలిపారు. నిపుణులు, సహోధ్యాపకుల అభినందనలు సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అధ్యాపకులు డాక్టర్ సత్యనారాయణ సమయపాలన,విద్యార్థులకు అందించే అకడమిక్ సపోర్ట్, విభాగ కార్యక్రమాలపై బాధ్యతా భావం వంటి లక్షణాలను ప్రశంసించారు. ఈసీఈ విభాగంలో పరిశోధన, నాణ్యతా ప్రమాణాల పెరుగుదలకు ఆయన కృషి కొనసాగుతుందన్న నమ్మకం వ్యక్తం చేశారు.

**కిట్స్ కుటుంబం తరపున శుభాకాంక్షలు**

కిట్స్ నిర్వహణ, అధ్యాపకులు, విద్యార్థులు కలిసి డాక్టర్ దివ్వెళ్ల సత్యనారాయణకి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలుపుతూ ఆయన ముందునాళ్లలో మరిన్ని పరిశోధనా పేపర్లు, ప్రాజెక్టులు, అకడమిక్ విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

# తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలం ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి

(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 16)



తెలుగుదేశం పర్టీకి కార్యకర్తలే బలం అని గిద్దలూరు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి అన్నారు. ఆదివారం బేస్తవారిపేట తెలుగుదేశం పార్టీ నూతన కార్యాలయంలో పార్టీ జెండాను ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీకి కార్యకర్తలే బలమన్నారు.బేస్తవారిపేట మండలం, టౌన్ నందు బేస్తవారిపేట మండల టిడిపి అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన తెలుగుదేశం పార్టీ కార్యాలయాన్ని ఆయన రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ పార్టీ కార్యాలయం ప్రజలు, ప్రభుత్వానికి మధ్య వారిదిగా ఉండాలన్నారు. ప్రజలకు ఏ సమస్య వచ్చిన పార్టీ కార్యాలయం గడప తొక్కేలాగా సేవలు అందించాలన్నారు. తెలుగుదేశం పార్టీ పేదలకు అండగా నిలుస్తుందన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి కార్యక్రమమాలు, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తరంగా తీసుకొని వెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బేస్తవారిపేట మండల పార్టీ అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంతిక నరసింహ యాదవ్, బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు సైదులు, బేస్తవారిపేట క్లస్టర్ ఇంచార్జి ముప్పురి రాము, బేస్తవారిపేట మండల అధ్యక్షురాలు సున్నం అనిత, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, తదితులు పాల్గొన్నారు.

# విశాఖ సమ్మిట్ విజయవంతం పై హర్షం వ్యక్తం చేసిన కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు

### రెండు రోజుల్లో 13 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు

### సుమారు 16లక్షల ఉద్యోగాలు రాబోతున్నాయి

### చంద్రబాబు, లోకేష్‌దే ఈ ఘనత

(షణ్ముఖ వెలుగు, కందుకూరు, నవంబర్ 16)



రెండు రోజులపాటు విశాఖ వేదికగా జరిగిన సిఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్ర ప్రదేశ్ కు భారీ ఎత్తున పెట్టుబడులు రాబోతున్నాయని, ఇకనుంచి రాష్ట్ర దశా దిశ ఊహించనంతగా మారబోతోందని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, మంత్రి నారా లోకేష్ రాష్ట్రం కోసం ఎంతగా శ్రమిస్తున్నారో విశాఖ సమ్మిట్ ద్వారా నిరూపితమైందన్నారు. మొత్తం 613 ఒప్పందాల ద్వారా 13.25 లక్షల కోట్లు రూపాయలు పెట్టుబడులు పెట్టేందుకు వివిధ కంపెనీలు ముందుకు వచ్చాయని తెలిపారు. వీటి ద్వారా 16 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కలుగుతాయని చెప్పారు. పరిశ్రమల ఏర్పాటుకు రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలు, రాష్ట్రంలో ఉండే భోగోళిక వసతులు చూసి పారిశ్రామికవేత్తలు కంపెనీల ఏర్పాటుకు ఉత్సాహం చూపారని అన్నారు. సిఆర్డిఏ, ఎనర్జీ , ఫుడ్ ప్రాసెసింగ్, పరిశ్రమలు, వాణిజ్యం, ఐటి, ఎలక్ట్రానిక్స్, టూరిజం, మునిసిపల్ వంటి కీలక శాఖలో ఒప్పందాలు జరిగాయన్నారు. రాష్ట్రాన్ని పెట్టుబడిల హబ్ గా మార్చేందుకు చంద్రబాబు నాయుడు చేస్తున్న కృషి అమోఘమైనదని నాగేశ్వరరావు గారు కొనియాడారు. మరోవైపు రాష్ట్రంలో ఒక ప్రాంతానికి మాత్రమే కాకుండా మూడు ప్రాంతాలకు సమానంగా పెట్టుబడులు తీసుకొచ్చేలా కృషి చేశారని అన్నారు. రాయలసీమకు రెన్యువబుల్, మ్యానుఫ్యాక్చరింగ్ రంగాల్లోనూ, కోస్తాంధ్రకు క్వాంటం, పెట్రో, ఆక్వా, పోర్ట్ ఆధారిత రంగాల్లోనూ, ఐటి ఏఐ ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలలో విశాఖకు అధికంగా పెట్టుబడులు వచ్చాయన్నారు. అలాగే భవిష్యత్తులో ప్రతి నియోజకవర్గానికి ఒక ఎంఎస్ ఎంఈ పార్కును ఏర్పాటు చేసి ఇంటికొక పారిశ్రామికవేత్తను తయారు చేసే లక్ష్యంతో ముఖ్యమంత్రివర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో కూటమి ప్రభుత్వం అడుగులు ముందుకు వేస్తోందని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ప్రశంసించారు. గతంలో జీనోమ్ వ్యాలీ, మైక్రోసాఫ్ట్ వంటి ఐటి దిగ్గజ కంపెనీలను హైదరాబాద్ కు తీసుకువచ్చి అభివృద్ధి సృష్టించిన చంద్రబాబు నాయుడు , ప్రస్తుతం ప్రాంతానికి ఒక ప్రధాన పరిశ్రమలు తీసుకొచ్చి మరోసారి చరిత్ర సృష్టించబోతున్నారని చెప్పారు.

# హరిత ఆంధ్ర ప్రదేశ్ ఇన్‌స్టిట్యూషన్ ప్లాంటేషన్

(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 16)



మండలంలోని దేవరాజుగట్టు గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం ఆధ్వర్యంలో నిర్వహించిన హరిత ఆంధ్ర ప్రదేశ్ – ఇన్‌స్టిట్యూషన్ ప్లాంటేషన్ కార్యక్రమంలో యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పండ్ల మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హరిత ఆంధ్ర ప్రదేశ్ కోసం అత్యంత దూరదృష్టితో ప్రణాళికలు రూపొందించి, ప్రతి గ్రామంలో పచ్చదనం పెంపు కార్యక్రమాలు అమలు చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును పచ్చగా తీర్చిదిద్దేందుకు అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. పాఠశాలలో పచ్చదనం పెంచే కార్యక్రమాలను ప్రోత్సహిస్తూ, మారుతున్న వాతావరణ పరిస్థితుల నుంచి ప్రజలను రక్షించేందుకు చెట్ల పెంపకం ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పిస్తున్నారని అన్నారు. చెట్టును నాటటం ఒక సేవ మాత్రమే కాదు, అది భవిష్యత్తు తరాలకు జీవనాధారమవుతుందని, రాబోయే తరాల కోసం ఇస్తున్న మహత్తరమైన కానుక అని గూడూరి ఎరిక్షన్ బాబు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి జాన్ సుందరం, ఏపీవో సాంబయ్య, గ్రామ సర్పంచ్ లక్ష్మీదేవి, పెద్దారవీడు కన్వీనర్ మెట్టు శ్రీనివాసరెడ్డి, మాజీ మండల కన్వీనర్ గొట్టం శ్రీనివాసరెడ్డి, మాజీ ఎంపీపీ చంద్రగుంట్ల నాగేశ్వరరావు, మాజీ జడ్పీటీసీ జెడ్డా రవి, రాష్ట్ర రోడ్డు డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ నక్క శ్రీను యాదవ్ సర్పంచ్ ఆకుమల శ్రీనివాసరెడ్డి, నాయకులు మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు యాదవ్, మండలంలోని అధికారులు, కూటమి నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొన్నారు.



# ఘనంగా "సనాతన ధర్మక్షయము కలిధర్మమయం" పుస్తకావిష్కరణ

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)



58వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల సందర్భంగా ఆదివారం రాత్రి జిల్లా కేంద్ర గ్రంథాలయంలో స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా విశ్రాంత డిప్యూటీ మేనేజర్ అచ్యుతుని శ్రీనివాసరావు రచించిన సనాతన ధర్మక్షయము బికలి ధర్మమయము పుస్తక ఆవిష్కరణ ఘనంగా జరిగింది. నరసం రాష్ట్ర గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ సభ అధ్యక్షత వహించారు. ఆమె మాట్లాడుతూ సమకాలీన సమాజానికి ఇటువంటి రచనలు అవసరమన్నారు. మతాల మధ్య సమన్వయాన్ని రచయిత చక్కగా ప్రతిబింబించారని చెప్పారు. పరిశోధనాత్మక స్థాయిలో వ్రాసిన ఈ రచనను ప్రతి ఒక్కరూ తప్పకుండా చదవాలని ఆకాంక్షించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఒంగోలు అసిస్టెంట్ కమిషనర్ తుమ్మల రాంభూపాల్ రెడ్డి పుస్తకాన్ని ఆవిష్కరించి మాట్లాడుతూ ఆదర్శవంతమైన జీవితానికి మతాలు ఎంతగానో తోడ్పాటు నిచ్చాయన్నారు. అన్ని మతాలు మంచినే ప్రబోధించాయని వాటి మార్గంలో మనందరం నడవాలని రచయిత సూచించడం గొప్ప విషయంగా పేర్కొన్నారు. గ్రంథాలయ ఇంచార్జ్ కాళహస్తి సంపూర్ణ వారోత్సవాల సందర్భంగా తాము చేస్తున్న కార్యక్రమాలను వివరించారు. ప్రఖ్యాత విశ్లేషకులు డాక్టర్ బీరం సుందరరావు పుస్తక సమీక్ష చేశారు. ఆయన తన ప్రసంగంలో రచయిత వైవిధ్యమైన సంక్లిష్టమైన అనేక ప్రశ్నలకు సమాధానాలు చెప్పారు. ఇలాంటి రచనలు విశ్వవిద్యాలయ విద్యార్థులకు పరిశోధనాత్మకంగా ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు 35 వ డివిజన్ కార్పొరేటర్ ఆదిపూడి గిరిజా శాండిల్య, కళామిత్ర మండలి (తెలుగు లోగిలి) జాతీయ అధ్యక్షులు డాక్టర్ నూనె అంకమ్మరావు, విశిష్ట అతిథులుగా పాల్గొన్నారు. వారు తమ మాటల్లో సనాతన ధర్మము కాలానుగుణంగా మారుతూ వస్తుందని చెప్పారు. రచయిత ఆ విషయాన్ని చక్కగా తెలియజేశారు అన్నారు.కవయిత్రి సింహాద్రి జ్యోతిర్మయి సభాహ్వానంతో కార్యక్రమం ప్రారంభమైంది. పద్యసారస్వత పరిషత్ అధ్యక్షులు మాగంటి శ్రీరామమూర్తి, శ్రీకృష్ణదేవరాయ సాహిత్య సాంస్కృతిక సేవా సమితి అధ్యక్షులు కుర్రా ప్రసాద్ బాబు, స్వాతంత్ర సమరయోధుని కుమారుడు పర్వతం రాంప్రసాద్, ఆధ్యాత్మికవేత్త నెమ్మాని సీతారామమూర్తి , డాక్టర్ విద్యా శంకర్, డా.రోహిణి గౌరవ అతిథులుగా పాల్గొన్నారు. నరసం జిల్లా కోశాధికారి బీరం అరుణ వందన సమర్పణ చేశారు. ఇందులో భాగంగా జిల్లాలోని ప్రముఖులైన యు.వి.రత్నం, పిన్ని వెంకటేశ్వర్లు, పి.ఝాన్సీ దుర్గ, డాక్టర్ మున్నంగి రాజకుమారి, డాక్టర్ చింతపల్లి ఉదయ జానకి లక్ష్మి, ఆదూరి మనోహర, రామచంద్రుని లక్ష్మి, పరాంకుశం కృష్ణవేణి, మైనంపాటి సాయికుమార్, ధర్నాసి చిరంజీవి, బీరం అరుణ, గంధవళ్ళ పద్మజ, కందుల మధు, బండారు సునీత, నాటారు లక్ష్మీ నాంచారమ్మ, డాక్టర్ మాగంటి శ్రీనివాసమూర్తి తదితర కవులు కవయిత్రులు సత్కారాలు స్వీకరించారు.ఇంకా ఈ సభలో యం సూర్య కుమారి, కె బాలకోటయ్య, ధేనువకొండ సుబ్బారావు, నెమ్మాని హరిప్రియ, శ్రీరామ కవచం సాగర్, ఓరుగంటి ప్రసాద్, జ్వాలా ఉమామహేశ్వరశర్మ, తదితరులు పాల్గొన్నారు.

# సింగరాయకొండ ఎస్ఐ సహకారం వల్లే పోక్సో కేసు నిందితుడికి బెయిల్

## కీచక గురువులకు శిక్ష పడే వరకూ న్యాయ పోరాటం చేస్తాం

## దళిత హక్కుల నేత నీలం నాగేంద్రరావు



**(షణ్ముఖ వెలుగు, కొండపి, నవంబర్ 16)**

సింగరాయకొండ ఎస్ఐ మహేంద్ర సహకారం వల్లే పోక్సో కేసులో టీచర్ హజరత్తయ్యకు గంటల వ్యవధిలో బెయిల్ వచ్చిందని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు అన్నారు. ఆదివారం ఒంగోలులోని తన కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసు సెక్షన్ల నమోదులో అనేక లోపాలున్నాయన్నారు. 18 సంవత్సరాల లోపు బాల బాలికలపై, ఆ బాల బాలికలకు నమ్మకమైన వ్యక్తులు అనగా, టీచర్లు, వైద్యులు, పోలీసులు, కుటుంబ సభ్యులు, బంధువులు లైంగిక వేధింపులకు పాల్పడినప్పుడు సెక్షన్ 9 వేయాల్సి ఉండగా, ఎస్ఐ మహేంద్ర క్రైమ్ నెంబర్ 174/25 కేసులో సెక్షన్ 9 వేయలేదన్నారు. సెక్షన్ 9 వేసుంటే, హజరత్తయ్యకు బెయిల్ వచ్చే అవకాశం లేదన్నారు. హజరత్తయ్యకు బెయిల్ రావడం కోసం సెక్షన్ 9 వెయ్యలేదన్నారు. ఎస్ఐ మహేంద్ర క్రైమ్ నెంబర్ 174 పోక్సో కేసులో నేరం చేసిన వ్యక్తి స్థానం, స్థాయికి తగిన సెక్షన్ వేయలేదన్నారు. టీచర్ పిల్లి హజరత్తయ్యను ఆగస్టు 14న కలెక్టర్ సస్పెండ్ చేసినప్పటి నుండి, రాజకీయ నాయకుల డైరెక్షన్లో ఎస్ఐ మహేంద్ర సుప్రీంకోర్టు మార్గదర్శకాలకు విరుద్ధంగా వ్యవహరించాడన్నారు. ఎస్ఐ మహేంద్ర ఈ కేసులో అనేక తప్పులు చేశాడన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కంప్లైంట్ ఇచ్చేందుకు ఆగస్టు 19న స్టేషన్ కి వెళ్లిన డిప్యూటీ ఈఓ చంద్రమౌళీశ్వరరావు నుండి ఎస్ఐ మహేంద్ర ఫిర్యాదు తీసుకోలేదన్నారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మరలా సెప్టెంబర్ 9న ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసిన ఎస్ఐ, నవంబర్ 2 వరకు అంటే సుమారు రెండు నెలల పాటు కేసు దర్యాప్తుకు సంబంధించి ఏం చేశారో చెప్పాలని ప్రశ్నించారు. బాధితుల, బాధితుల కుటుంబ సభ్యుల ఆగ్రహావేశాలను తగ్గించేందుకు ఉద్దేశపూర్వకంగా కాలయాపన చేశారన్నారు. ఎస్ఐ మహేంద్ర కేసు ఫాల్స్ చేస్తానని హామీ ఇచ్చినందునే, సస్పెన్షన్ పిరియడ్ ముగియకముందే, టీచర్ పిల్లి హజరత్తయ్య తనకు పోస్టింగ్ ఇవ్వాలని అక్టోబర్ లోనే డిఇఓ కు అర్జీ పెట్టాడన్నారు. టీచర్ చిరుమళ్ళ మాధవరావును అరెస్టు చేసే అవకాశం ఉన్నప్పటికీ, అరెస్టు చేసేందుకు ప్రయత్నించలేదన్నారు. మాధవరావు తప్పించుకునే అవకాశం కల్పించాడన్నారు. టీచర్ పిల్లి హజరత్తయ్యను శుక్రవారం పోలీస్ స్టేషన్‌కు తీసుకువచ్చి, శనివారం కోర్టులో హాజరు పరిచే వరకూ హై డ్రామా నడిపారన్నారు. శుక్రవారం మధ్యాహ్నం నుండి శనివారం కోర్టులో హాజరు పరిచే వరకు పోలీసుల అదుపులో ఉన్న హజరత్తయ్య కదలికల గురించి ఎస్ఐ మహేంద్ర ప్రకటన చేయాలని నాగేంద్ర డిమాండ్ చేశారు. విచారణ బాధ్యత నుంచి ఎస్ఐ మహేంద్రను తప్పించాలని, కోరినప్పటికీ, విచారణ అధికారిగా ఎస్ఐని కొనసాగించడం వల్లే కేసు దర్యాప్తు పారదర్శకంగా జరగలేదన్నారు. రాజకీయ నాయకులు దళితుడైన ఎస్ఐ మహేంద్రతో నిబంధనలకు విరుద్ధంగా పనిచేయించారన్నారు. బాధితుల్లో ఒక దళిత బాలిక ఉన్నప్పటికీ, దళితుడైన ఎస్ఐ మహేంద్ర క్రైమ్ నెంబర్ 174/25 పోక్సో కేసులో ఎస్సీ, ఎస్టీ యాక్ట్ సెక్షన్ వేయలేదన్నారు. క్రైమ్ నెంబర్ 174/25 కేసు నమోదు, విచారణ తీరుపై న్యాయపోరాటం చేస్తామని, హజరత్తయ్య కేసులో ప్రజా సంఘాల న్యాయపోరాటం ఇప్పుడే మొదలైందన్నారు.

# వైఎస్సార్సీపీ కోటి సంతకాల సేకరణ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే అన్నా

**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 16)**





మార్కాపురం మున్సిపాలిటీలో 17 వ బ్లాక్ ఇంచార్జ్ కరీముల్లా ఆధ్వర్యంలో ఆదివారం కోటి సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే, వైసీపీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి అన్నా వెంకట రాంబాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన గజామాలతో ఘన స్వాగతం పలుకుతూ అడుగడుగునా ప్రజలు స్వాగత, సన్మానాలు చేశారు. ఈ సందర్భంగా అన్నా రాంబాబు మాట్లాడుతూ ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రయివేట్ పరం చేస్తూ కూటమి ప్రభుత్వం జారీ చేసిన జీవోలకు నిరసనగా ఆ ఉత్తర్వులను వెనువెంటనే రద్దు చేసి ప్రభుత్వమే మెడికల్ కాలేజీల నిర్మాణం, నిర్వహణ చేపట్టాలని డిమాండ్ చేస్తూ వైఎస్సార్ సీపీ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టడం జరిగిందన్నారు. ప్రజలందరూ న్యాయం వైపు నిలవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం టౌన్ అధ్యక్షుడు షేక్ సలీం, ఏపీ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ షంషీర్ అలీ బేగ్, ఏపీ స్టేట్ డాక్టర్ వింగ్స్ సెక్రటరీ డాక్టర్ మక్బుల్ బాషా, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సయ్యద్ గౌస్ మొహిద్దీన్, గొలమారి శ్రీనివాసరెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ టు అంజమ్మ శ్రీనివాస్, సత్యంరెడ్డి, 9వ బ్లాక్ కౌన్సిలర్ సిరాజ్ బేగ్. కొత్త కృష్ణ, 18వ బ్లాక్ ఇంచార్జి సయ్యద్ గఫూర్, 11 బ్లాక్ ఇన్చార్జ్ ఉత్తంకుమార్, 31వ బ్లాక్ ఇంచార్జ్ ఏడుకొండలు, 8వ బ్లాక్ ఇంచార్జి గొలమారి శ్రీనివాసరెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొన్నారు. ఈ ప్రభుత్వానికి కనువిప్పు కావాలన్నారు.









# విజయవంతమైన గాండ్ల సంఘ కార్తిక వనభోజన కార్యక్రమం

(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 16)

పొదిలి పట్టణంలోని గోశాల నందు ఆదివారం గాండ్ల సంక్షేమ సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు చిట్టెంశెట్టి వెంకటకృష్ణరావు, పొదిలి యూనిట్ ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి ఆధ్వర్యంలో కార్తీక వనభోజనం మహోత్సవం, గోపూజ, మహాశివ అభిషేకం నిర్వహించారు. అనంతరం కృష్ణారావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన సభలో రాష్ట్ర సలహాదారులు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు తిరుపతి హరిగోపాల్ మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని 26 జిల్లాలలో ప్రకాశం జిల్లాలో ఉన్న గాండ్ల సామాజిక వర్గం యొక్క ఐక్యతను ప్రత్యేకతను అభినందించారు. అనంతరం ప్రకాశం జిల్లా గౌరవ సలహాదారులు తగ్గేల నాగభూషణం మాట్లాడుతూ 2000 సంవత్సరంలో సంఘం స్థాపించామని 25 సంవత్సరాల పూర్తయిన సందర్భంగా ప్రకాశం జిల్లాలో సిల్వర్ జూబ్లీలో మహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని సూచించారు. మార్కాపురం భారతీయ జనతా పార్టీ ఇన్చార్జి పివి కృష్ణారావు మాట్లాడుతూ భారతదేశాన్ని పరిపాలిస్తున్న గొప్ప నాయకులు బీసీ సామాజిక వర్గానికి చెందిన వ్యక్తి నరేంద్ర మోడీ అని కొనియాడుతూ బిసి లకు 18 రకాల వృత్తుల వారికి ఏర్పాటుచేసిన విశ్వకర్మ పథకం ను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రధాన కార్యదర్శి దాసరి గురుస్వామి మాట్లాడుతూ విద్యకు ప్రాధాన్యత ఇస్తూ పిల్లలను చక్కగా చదివించుకోవాలన్నారు. చదువులో రాణించినట్లయితే అన్ని రంగాల్లో రాణించగలరని తెలిపారు. యూత్ కన్వీనర్ రోషన్ బాబు మాట్లాడుతూ అతి త్వరలో కార్పొరేషన్ రాబోతున్నందుకు చాలా సంతోషమని తెలిపారు. అనంతరము సాంప్రదాయ పద్ధతిలో విందు భోజనం ఏర్పాటుచేసి తదుపరి మహిళలకు కుర్చీలాట కోలాటం డ్యాన్స్ నిర్వహించి బహుమతి ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు గిద్దలూరు ప్రభాకర్, హరి గోపాల్, వరికుంట్ల రాజా, సిరిగిరి సత్య, ప్రకాశం జిల్లా గౌరవ అధ్యక్షులు తంగేళ్ల నాగభూషణం, ప్రధాన కార్యదర్శి వరికుంట్ల వెంకటేశ్వర్లు, జిల్లా యూత్ కన్వీనర్ రోషన్ బాబు, జిల్లా గౌరవ సలహాదారులు చిట్టెంశెట్టి పెద్ద సుబ్బారావు, కోశాధికారి వరికుంట్ల హనుమంతరావు, ఏరువ వెంకటరామయ్య, దుడ్డు హరి, బట్టు పిచ్చయ్య, ఫణి, మాధవి, హారిక, అనూష, తదితరులు పాల్గొన్నారు.







## కాంట్రాక్టర్ రామాంజనేయులు నుంచి రక్షణ కల్పించండి

### ఆర్‌డబ్ల్యుఎస్ ఈఈ నాగేశ్వరరావు కార్యాలయం ముందు ధర్నా



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

కొండేపి నియోజకవర్గానికి చెందిన కాంట్రాక్టర్ రామాంజనేయులు గతంలో పనిచేసి రావలసిన బిల్లులను ఇవ్వాలని ఈఈ నాగేశ్వరావు కు కాంట్రాక్టర్ ఫోన్ చేసి బెదిరిస్తున్నట్టు తెలిపారు. ఆదివారం ఆయన ఆర్‌డబ్ల్యుఎస్ కార్యాలయం వద్ద ధర్నాకు దిగారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విషయం పై జిల్లా ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా ఏమి చర్యలు తీసుకోలేదని వాపోయారు. జిల్లా అధికారి సమక్షంలో పోలీస్ కేసులు పెడితే గుడ్డలు ఊడదీసి కొడతానని బెదిరింపులకు పాల్పడ్డాడన్నారు. దీనికి ప్రత్యక్ష సాక్షి జిల్లా అధికారి అని తెలిపారు. గతంలో రావలసిన బిల్లుకు నాకు ఎలాంటి సంబంధం లేదని, నేను నాలుగు నియోజకవర్గాల్లో విధులు నిర్వహిస్తూ తిరుగుతూ ఉంటానని, ఎటువైపు నుంచి ఎవరు వచ్చి ఏం చేస్తారోనని భయాందోళన చెందుతున్నట్లు ఈఈ నాగేశ్వరావు తెలిపారు. కాంట్రాక్టర్ రామాంజనేయులు నుంచి రక్షణ కల్పించాలని జిల్లా అధికారులను వేడుకున్నారు.

## కోటి సంతకాల సేకరణలో స్వచ్ఛందంగా పాల్గొన్న వైసీపీ నాయకులు



(షణ్ముఖ వెలుగు, పొదిలి, నవంబర్ 16)

పొదిలి నగరపంచాయతీ పరిధిలోని 5, 6వ వార్డుల్లో ఆదివారం వైసీపీ ఆధ్వర్యంలో కోటి సంతకాల సేకరణ కార్యక్రమాన్ని నగర పంచాయతీ అధ్యక్షులు సానికొమ్ము శ్రీనివాసరెడ్డి స్వయంగా చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వం మెడికల్ కళాశాలలపై అవలంభిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా వైసీపీ అధిష్టానం ఇచ్చిన పిలుపు మేరకు సంతకాల సేకరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ కన్వీనర్ జి శ్రీనివాసులు, జిల్లా యూత్ జనరల్ సెక్రెటరీ ఫిరోజ్, పొదిలి మున్సిపల్ వింగ్ సెక్రెటరీ యశోదరావు, కొండలరావు, మహేష్, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల పక్షాన పోరాడే పార్టీ వైయస్సార్సీపి పార్టీ

## యర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్

(షణ్ముఖ వెలుగు, యర్రగొండపాలెం టౌన్, నవంబర్ 16)




ప్రజల పక్షాన పోరాడే పార్టీ ఏదైనా ఉన్నదంటే అది కేవలం వైఎస్ఆర్సిపి కాంగ్రెస్ పార్టీ అని ఎర్రగొండపాలెం ఎమ్మెల్యే తాటిపర్తి చంద్రశేఖర్ అన్నారు. ఆదివారం తాడేపల్లి గూడెంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నూతనంగా ఏర్పాటు చేసే మార్కాపురం జిల్లాలోని యర్రగొండపాలెం నియోజకవర్గం లో శ్రీశైలం ను కలపాలి అన్ని ఎమ్మెల్యే చంద్రశేఖర్ డిమాండ్ చేశారు.

జిల్లా కేంద్రంగా మార్కాపురంను ఏర్పాటు చేస్తామని ఇప్పుడు జిల్లా పూసే ఎత్తటం లేదని మండిపడ్డారు. శ్రీశైలం ఎర్రగొండపాలెం లో అంతర్భాగం కావాలన్నారు. యర్రగొండపాలెం నియోజకవర్గంలో శ్రీశైలాన్ని కలపాలని, శ్రీశైలం పోవాలంటే ఆంధ్రప్రదేశ్ నుంచి ఎక్కడి నుంచి రావాలన్నా దోర్నాల నుండే శ్రీశైలం పోవాలన్నారు. శ్రీశైలంకి ముఖ ద్వారాలుగా ఉన్నటువంటి త్రిపురాంతకేశ్వరస్వామి ఆలయం, మార్కాపురం ఆలయం అలా నాలుగు దిక్కుల నాలుగు ఆలయాలు శ్రీశైలంకు యర్రగొండపాలెంతో అనుసంధానం ఉందన్నారు. సాంస్కృతి, సంప్రదాయం ఇక్కడ ఉన్నటువంటి భౌగోళిక స్వరూపం శ్రీశైలం తోటి ముడిపడిందన్నారు. యర్రగొండపాలెం వెనుకబడి ఉంది. శ్రీశైలంతో కలిపి ఉన్నటువంటి మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తూ శ్రీశైలంని కూడా కలిపి ఇస్తేనే యర్రగొండపాలెంకు న్యాయం జరుగుతుందన్నారు. డ్రామాలాడి మీరు కావాలని కాలాన్ని మీరు వెనకేసుకుంటూ పోతే చూస్తూ ఉండేటువంటి ప్రసక్తే లేదన్నారు. ఇప్పటికన్నా కళ్ళు తెరవండి. మీ డ్రామాలని మానండి. ప్రజలకి సేవ చేయండి అన్నారు. రాష్ట్రంలో కక్షపూరిత రాజకీయాలు చేయటం తగదన్నారు. ఇటీవల కాలంలో హిందూపురంలో వైఎస్ఆర్సిపి కార్యాలయం పై దాడి చేయటం ఏమాత్రం తగదన్నారు. టిడిపి కార్యాలయాలు మీకు దేవాలయాలుగా, ఇతర పార్టీ కార్యాలయాలు దెయ్యాలకోటల్లా కనిపిస్తాయా అని మండిపడ్డారు. మా పార్టీ మీద, పార్టీ నాయకుల మీద, పార్టీ ఆఫీసుల మీద దాడి చేయటం, ఫర్నిచర్, అద్దాలు పగలగొట్టడం మీ నాయకుడు మీకు నేర్పిన సంస్కృతా అన్నారు. వైసీపీ ఎమ్మెల్యే ప్రశ్నిస్తే దాడి చేయడం, జైల్లో పెట్టించటం, ఇదెక్కడి న్యాయం. ముఖ్యమంత్రి స్థాయిలో ఉండి ఒక జబర్దస్త్ కమెడియన్, ప్రతిపక్ష నాయకుల పై కక్షపూరితంగా వ్యవహరించడం సిగ్గుచేటన్నారు. మీరు చేసే ప్రతి అవినీతిని ప్రజలు చూస్తున్నారు. ప్రతిపక్షం వెంటాడుతుంటుంది. వైఎస్ఆర్సిపి పార్టీ మీద నిందలు వేస్తే మీకు మీరే దిగజారి పోతారన్నారు.

## స్పెషల్ డ్రైవ్ నిర్వహించిన ఎస్ఐ సుధాకర్





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

కొత్తపట్నం సెంటర్‌లో త్రిబుల్ రైడ్, సరైన పత్రాలు లేని వాహనాలను, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వాళ్ళ ను ఆపి సరైన పత్రాలు, లైసెన్స్ ఉన్నాయా లేవా అడిగి తెలుసుకుని, లైసెన్స్ లేకుండా వాహనాలు నడిపే వాళ్ళకి ఎస్ఐ సుధాకర్ జరిమానా విధించారు. ఈ కార్యక్రమంలో కొత్తపట్నం పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఘనంగా కనిగిరి ఆక్స్‌ఫోర్డ్ ఐఐటీ, మెడికల్ అకాడమీ వార్షికోత్సవం



(షణ్ముఖ వెలుగు, కనిగిరి టౌన్, నవంబర్ 16)

కనిగిరి బి ఆర్ ఆక్స్‌ఫోర్డ్ ఐఐటీ, మెడికల్ అకాడమీ కళాశాలలో రెండవ వార్షికోత్సవ వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జబర్దస్త్ కమీడియన్ నూకరాజు, శాంతిశ్వరూప్‌లు పిల్లలను, కనిగిరి ప్రజలను ఉత్సహ పరిచారు. ఈ కార్యక్రమంలో విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కరరావు పాల్గొని పిల్లలు చదువుతో పాటు క్రమశిక్షణతో నడుచుకొని మెలిగితే భవిష్యత్‌లో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారన్నారు. వీరితో పాటు కరస్పాండెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ షేక్ షియాజ్, బాలభాస్కర్, నరేంద్ర, కనిగిరి కాలేజీ డైరెక్టర్ పగడాల రాంబాబు పాల్గొని పిల్లలను ఉత్సాహపరిచారు.

# శ్లోకాలతో ధారణా శక్తి వృద్ధి

## విద్యార్థులకు ప్రయోజనకరంగా

## శ్రీగిరి, చిన్మయ బాలవిహార్ శిక్షణ తరగతులు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)

సంస్కృత శ్లోకాలతో పాటు తెలుగు పద్యాలను కంఠస్థం చేయడం ద్వారా విద్యార్థులలో ధారణ శక్తి మరింత ఇనుమడిస్తుందని చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పేర్కొన్నారు. ఒంగోలులోని కుర్తాళం శ్రీ సిద్ధేశ్వరీ పీఠ పాలిత శ్రీ గిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం.. చిన్మయ మిషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న బాల విహార్ శిక్షణా తరగతులలో భాగంగా ఆదివారం ఏర్పాటైన కార్యక్రమంలో ఆయన విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగించారు. తెలుగు పద్యాలతో పాటు సంస్కృత శ్లోకాలను నేర్చుకోవడం ద్వారా విద్యార్థులలో ధారణా శక్తి వృద్ధి చెందుతుందని వివరించారు. బాల విహార్ శిక్షణా తరగతుల వల్ల విద్యార్థులలో బహుముఖ సంస్కారాలు నైపుణ్యాలు మరింత



వృద్ధి చెందుతాయని పవిత్ర చైతన్య వెల్లడించారు. ప్రతి ఆదివారం క్రొత్త విషయాలను విద్యార్థులకు నేర్పించడం జరుగుతుందని తెలిపారు. విద్యార్థులలో నిబిడీకృతమై ఉన్న శక్తి సామర్థ్యాలను వెలికి తీసే విధంగా శ్రీగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్వాహకులు, చిన్మయ మిషన్ ప్రతినిధులు చేస్తున్న కృషిని విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులు ఉపాధ్యాయులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. శ్రీగిరి దేవస్థానం గో క్షేత్ర భవనంలో జరిగిన శిక్షణ తరగతులను శ్రీగిరి దేవస్థానం ధర్మకర్తల మండలి చైర్ పర్సన్ ఆలూరు ఝాన్సీ రాణి, ధర్మకర్తల మండలి ప్రతినిధులు చిన్మయ మిషన్ ప్రబోధకులు పవిత్ర చైతన్య పర్యవేక్షించారు.

## విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ ఆటలు





(షణ్ముఖ వెలుగు, ఉలవపాడు, నవంబర్ 16)

మండల కేంద్రమైన ఉలవపాడు శాఖా గ్రంథాలయంలో 58 వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల వేడుకల్లో భాగంగా ఆదివారం విద్యార్థులకు మ్యూజికల్ చైర్స్ ఆటను నిర్వహించారు. వారం రోజుల పాటు నిర్వహించే సాంస్కృతిక కార్యక్రమాలలో గెలుపొందిన విజేతలకు వారోత్సవాల ముగింపు సందర్భంగా 20వ తేదీన బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు.

# దేశ హితం అకాక్షించండి

## శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ

### ఆంధ్రాశ్రమంలో ఆధ్యాత్మిక పరిమళాలు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

నేను పుట్టిన సువి శాలమైన ఈ దేశం, ప్రపంచం బాగుండాలని ప్రతి పౌరుడు ఆకాక్షింస్తూ ఆ దేవ దేవుడు నీలకంఠె స్వరుని ప్రార్ధించాలని ప్రముఖ ఆధ్యాత్మిక ప్రవచన కారులు శ్రీ సామవేదం షణ్ముఖ శర్మ సమాజానికి సూచిస్తూ భక్తులకు అనుగ్రహభాషణం చేసారు. కలియుగ కైలాసం వారణాసి క్షేత్రంలో భక్తులకు ఆవాసం ఇస్తున్న ఆంధ్రాశ్రమంలో నీల కంఠేస్వర శతకం పై శ్రీ సామవేదం భక్తులకు అనుగ్రహ భాషణం చేశారు. ఈ సందర్భంగా భక్తి మార్గంలో అందరు పయనిస్తూ సమాజం పట్ల కూడా సామాజిక స్పృహ కలిగి ఉండాలని, అన్నారు. వారణాసి క్షేత్రంలోసాక్షాత్ నీలకంఠేశ్వరుడు కొలువై ఉన్నారని, భక్తితో సేవిస్తే స్వామి అనుగ్రహం అందరికి లభిస్తుందని తెలిపారు. నిర్మలమైన మనస్సు తొ స్వామిని సేవిస్తూ అలాగే సమాజం పట్ల ఎంతో భాద్యత తొ మెలగాలని సూచించారు. నేడు ఉగ్ర మూకలు, దుష్ట శక్తులు సమాజం పై దాడులు కు పాల్పడుతూ,చెడు చేస్తున్నాయి అని ఆందోళన వ్యక్తం చేశారు. దుష్ట శక్తులు రోజు రోజు కి కొత్త పుంతలు తొక్కుతూ సమాజానికి భయపెడుతూ, పౌరుల ప్రాణాలు హరిస్తున్న నేపథ్యం నేడు చూస్తున్నామని, ఈ దుష్ట శక్తుల భారీనుంచి కాపాడమని నీలకంఠె స్వరుని అందరు ప్రార్ధించాలని కోరారు. సమాజం బాగుంటే మనం బాగుంటామని అందరు ఎరుకలో





ఉంచుకోవాలని అనుగ్రహ భాషణం చేశారు.

**ఆంధ్రాశ్రమంలో ఆధ్యాత్మిక పరిమళాలు:** భూకైలాస క్షేత్రం వారణాసి. అటువంటి క్షేత్రంలో కొలువై ఉన్న శ్రీ గంగా అన్నపూర్ణ విశాలాక్ష్మి సమేత విశ్వనాధుని దర్శనంకు ప్రపంచ నలు మూలల నుంచి నిత్యం లక్ష లాది మంది భక్తులు వస్తుంటారు. కానీ ఈ క్షేత్రంలో వసతి సౌకర్యం కొంచెం కష్టం గా ఉంటుంది. పైగా భక్తులను బురిడీ కోటించే వాళ్ళు అనేకం. అలా చోటుచేసుకునే సంఘటనలు మనం సినీమాల్లో కూడా చూస్తుంటాం.అటువంటి ఈ కాశీ క్షేత్రంలో ముఖ్యంగా తెలుగు భక్తులకు శ్రీ రామ తారకా ఆంధ్రాశ్రమం రక్షణ తొ కూడిన వసతి ని దాదాపు ఆరు దశాబ్దాలుగా కల్పిస్తున్నది. నిత్యం వేలాది భక్తులు ఇక్కడ బస చేసుకోని, స్వామి వారిని దర్శించుకొని తిరిగి వెళ్ళుతుంటారు. కేవలం వసతి సౌకర్యం కాకుండ భక్తుల కు మంచి ఆధ్యాత్మిక సత్సంఘాలను ఆశ్రమ మేనే జింగ్ ట్రస్ట్ వేమూరి సుందరశాస్త్రి అందిస్తున్నారు. ఈ నేపథ్యంలో కంచి, కుర్తాళం, శృంగేరి పీఠాధి పతులను ఆహ్వానించి భక్తుల కు మంగళా శాసనాలు అందిస్తున్నారు. అలాగే హిందూ సమాజ అభ్యున్నతికి తోడ్ ప్పాటు అందించి, సమాజాన్ని జాగ్రతి చేసే ప్రముఖ ప్రవచన కారులు సామవేదం షణ్ముఖ శర్మ లాంటి పెద్దల చేత అధ్యాత్మిక ప్రసంగాలను భక్తులకు అందిస్తున్నారు. ఒక్క మాటలో చెప్పాలంటే ఆంధ్రాశ్రమంలో ఆధ్యాత్మిక పరిమళాలు వెదజల్లుతున్నాయి అని చెప్పవచ్చు. ఈ ఆశ్రమంలో వసతి చేసిన భక్తులు కూడా ఎంతో ఆనందం వ్యక్తం చేశారు.

# భారీ పరిశ్రమలతో యువతకు ఉపాధి

## ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

భారీ పరిశ్రమలతో యువతకు ఉపాధి లభిస్తుందని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్థన్‌రావు తెలిపారు. మీడియాను ఉద్దేశించి మాట్లాడుతూ విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగిన సిఐఐ సమ్మిట్ 2025 గురించి దామచర్ల జనార్దన్ మీడియాకు వివరించారు. రెండు రోజుల ఫలితాల్లో రాష్ట్రానికి రూ.13 లక్షల కోట్ల పైగా పెట్టుబడులు, 16 లక్షల యువతకు ఉద్యోగ అవకాశాలు వచ్చాయి. గత వైసీపీ ప్రభుత్వంలో కొత్త కంపెనీలు తీసుకురావటం అలా ఉంచి, ఉన్న కంపెనీలను పక్క రాష్ట్రాలకు తరిమారు. ఇప్పుడు సిఐఐ సమ్మిట్ ద్వారా ఆంధ్రప్రదేశ్ పెట్టుబడులు, ఉద్యోగాలు, అభివృద్ధిలో ముందడుగు వేస్తోందన్నారు. ఈ విజయానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఐటీ మంత్రి లోకేష్ నేతృత్వం కీలకమన్నారు. చంద్రబాబు నాయుడు రాష్ట్ర అభివృద్ధికి దృఢమైన దారిని చూపుతూ, పెట్టుబడులు, ఉద్యోగాలు, ఇన్నోవేషన్ పై ఫోకస్ చేసి, ఆంధ్రప్రదేశ్‌ను వ్యాపార కేంద్రంగా రూపొందించారు. లోకేష్ సిఐఐ సమ్మిట్ వేదికను ప్రతిష్టాత్మకంగా నిర్వహించి, కంపెనీలతో నేరుగా చర్చలు జరిపి, కొత్త పెట్టుబడులను రాష్ట్రానికి రావడానికి ఎంతో కృషి చేశారు. ప్రతి అవకాశాన్ని ఫలితాలుగా మార్చడంలో లోకేష్ కష్టం స్పష్టంగా కనిపించిందని దామచర్ల జనార్ధన్‌రావు అన్నారు.





# శ్రీశైలం మల్లన్నను దర్శించుకున్న మాజీ మంత్రి శిద్ధా రాఘవరావు దంపతులు

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

ప్రముఖ జ్యోతిర్లింగ క్షేత్రం శ్రీశైలం భ్రమరాంబ మల్లికార్జున స్వామిని ఆదివారం మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు దర్శించుకున్నారు. కుటుంబ సమేతంగా స్వామి వారికి అభిషేకం, ప్రత్యేక పూజలు, అమ్మవారి కుంకుమ పూజలు నిర్వహించారు. దేవస్థానం అధికారులు, వేద పండితులతో కలసి శిద్దా రాఘవరావు దంపతులకు ఆలయ మర్యాదలతో ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దర్శనం అనంతరం దేవస్థానం అధికారులు, అర్చకులతో కలసి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులకు వేద ఆశీర్వచనంతో స్వామి వారి తీర్థ ప్రసాదాలు, స్వామి వారి అమ్మవారి చిత్ర పటం, శేష వస్త్రాలు అందచేశారు.






# సంసిద్ధ ఇన్ఫ్రా ప్రాజెక్టు బ్రోచర్ ఆవిష్కరణ



**(షణ్ముఖ వెలుగు, మద్దిపాడు, నవంబర్ 16)**

ఒంగోలు నగరానికి పది కిలోమీటర్ల దూరంలో, 16వ నెంబర్ జాతీయ రహదారికి రెండు కిలోమీటర్ల సమీపంలో మద్దిపాడు మండలం దొడ్డవరప్పాడు వద్ద సుమారు 25 ఎకరాల్లో సంసిద్ద ఇన్ఫ్రా ప్రాజెక్టు ప్రవేట్ లిమిటెడ్ పేరిట భారీ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు సంసిద్ద ఇన్ఫ్రా ప్రాజెక్టు ప్రవేట్ లిమిటెడ్ మార్కెటింగ్ డైరెక్టర్ అభిషేక్ తెలిపారు. ఈ మేరకు సంసిద్ద ఇన్ఫ్రా ప్రాజెక్టు ప్రవేట్ లిమిటెడ్ వెంచర్ ఆవరణలో అభిషేక్ బ్రోచర్, ప్లానుని ఆదివారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గేటెడ్ కమ్యూనిటీ ద్వారా సుమారు 305 ప్లాట్లు ఏర్పాటు చేశామని, ఇందులో 105 ప్లాట్లు ఇప్పటికే అమ్ముడయ్యాయని తెలిపారు. అలాగే ఈ వెంచర్లోని ప్రతి ఇంటికి లక్ష లీటర్ల సామర్ధ్యం కల ట్యాంకర్ నుండి పైపు లైను ద్వారా మంచినీటి సౌకర్యం కూడా ఉందని, అలాగే ఈ వెంచర్లో సుమారు 40 అడుగుల సిమెంటు రోడ్లు, పార్కుతో పాటు స్విమ్మింగ్ పూల్ సౌకర్యం ఉందని, అలాగే జిల్లా ప్రజలకు సౌకర్యవంతమైన, ఆమోదయోగ్యమయిన రీతిలో ఈ ప్రాజెక్టు ఏర్పాటు చేస్తున్నట్లు అభిషేక్ తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ శ్రీ వేణుతల కాటంరాజు గంగాభవాని దేవస్థానంలో వనభోజన మహోత్సవం



**(షణ్ముఖ వెలుగు, పెద్దారవీడు, నవంబర్ 16)**

శ్రీ శ్రీ వేణుతల కాటంరాజు స్వామి వారి దేవస్థానంలో యాదవ రాజుల ఆధ్వర్యంలో ఆదివారం నిర్వహించిన వనభోజన మహోత్సవ కార్యక్రమం ఎంతో భక్తి శ్రద్ధల మధ్య వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో యర్రగొండపాలెం టిడిపి ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు, ఒంగోలు మార్కెట్ యార్డ్ చైర్మన్ సిరిపురం వెంకట్రావు యాదవ్, గిద్దలూరు మార్కెట్ యార్డ్ చైర్మన్ బైలడుగు బాలయ్య యాదవ్‌లు ప్రత్యేక అతిథులుగా పాల్గొ స్వామి వారిని దర్శించుకుని, భక్తులతో మమేకమై కార్యక్రమాన్ని మరింత శోభాయమానం చేశారు. ఈ కార్యక్రమానికి ఆలయ కమిటీ భాద్యులు పిన్నిక లక్ష్మి ప్రసాద్ యాదవ్ అధ్యక్షత వహించగా ఆలయ కమిటీ చైర్మన్ గుమ్మా గంగరాజు యాదవ్ పూజ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎరిక్షన్ బాబు మాట్లాడుతూ శ్రీ వేణుతల కాటంరాజు స్వామి వారి ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానన్నారు. దేవాలయాన్ని ప్రాంతీయ భక్తుల ఆధ్యాత్మిక కేంద్రంగా మరింత అభివృద్ధి చేయడంలో పూర్తిగా అండగా నిలుస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దారవీడు మండలం కూటమి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప భక్తులకు అన్నదానం చేసిన ఎమ్మెల్యే కందుల



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 16)**

మార్కాపురం పట్టణం నందు ఆదివారం శ్రీ అయ్యప్పస్వామి దేవస్థానం నందు మండల పూజ ప్రారంభోత్సవ మహోత్సవం సందర్భంగా అన్న ప్రసాద వితరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, జనసేన పార్టీ మార్కాపురం నియోజకవర్గ ఇంచార్జ్ ఇమ్మడి కాశీనాథ్‌లు హాజరై భక్తులకు స్వయంగా అన్న ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఏఎంసీ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మాజీ మున్సిపల్ చైర్మన్ వక్కలగడ్డ మల్లిఖార్జున, సిఐ సుబ్బారావు, జిల్లా కార్యదర్శి శిరిగిరి శ్రీనివాసరావు, తర్లుపాడు మండల అధ్యక్షులు చేతుల శ్రీనివాసులు, జనసేన నాయకులు పిన్నెబోయిన శ్రీనివాసులు, కంబం వెంకట రమణ, శివ సింగ్, ఫణీంద్ర, ఏలిశెట్టి భరత్, తదితరులు పాల్గొన్నారు.

# సామాజిక అసమానతలకు మూలం సనాతన ధర్మం

**సనాతన ధర్మంలో నూతన ఆవిష్కరణలకు చోటు లేదు**
**అన్ని కులాలలోని మహిళలు శూద్రులే**
**శూద్రులకు, మహిళలకు చదువుకునే హక్కు లేదు**
**ఎవరు ప్రశ్నించకుండా, తమ హక్కులను కాపాడుకోకుండా కర్మ సిద్ధాంతానికి పెద్దపీట**
**సనాతన ధర్మం కన్నా పురాతనమైనది ప్రజాస్వామ్య భావన**
**ప్రజలను దోపిడీ చేసేందుకే పాలకుల సనాతన ధర్మం భజన**
**సామాజిక, సాంస్కృతిక విశ్లేషకురాలు పి.ఏ దేవి**

**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

భారతదేశంలో సామాజిక అసమానతలకు మూలం సనాతన ధర్మం అని సామాజిక, సాంస్కృతిక విశ్లేషకురాలు పిఏ దేవి పేర్కొన్నారు. సైంటిఫిక్ సోషల్ స్టడీ సర్కిల్, ఒంగోలు నాలుగవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకొని ఒంగోలులోని మల్లయ్య లింగం భవనంలో 1917 అక్టోబర్ విప్లవం 108వ వార్షికోత్సవ సందర్భంగా సనాతన ధర్మం, సామాజిక అంతరాలు, ప్రజాస్వామ్యం అనే అంశంపై పిఏ దేవి ప్రసంగాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి సైంటిఫిక్, సోషలిస్ట్ స్టడీ సర్కిల్ నిర్వహణ బాధ్యులు ఎం వెంకయ్య అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా దేవి మాట్లాడుతూ అక్టోబర్ విప్లవం ప్రపంచంలోని అన్ని దేశాలతో పాటు దేశంలోని నెహ్రూ ను కూడా ప్రభావితం చేసిందన్నారు. పీడిత ప్రజానీకానికి తమ హక్కుల కోసం ఎంత గొప్పగా తిరగబడగలరో విశ్వాసం ఇచ్చింది అక్టోబర్ విప్లవం అన్నారు. 1905లో రక్ష ప్రజలు నెత్తిన మేరీ మాత విగ్రహాన్ని, క్రీస్తు విగ్రహాలను పెట్టుకొని జాన్ చక్రవర్తి వద్దకు తమ ఆకలి తీర్చుకోవటానికి బ్రెడ్ ఇవ్వాలని వెళ్లారన్నారు. దేవుడిపై ప్రేమతో జాలి చూపిస్తారని ఆశించారన్నారు. అయినప్పటికీ జాబ్ చక్రవర్తి నిరంతరాయంగా కాల్పులు జరిపారు అన్నారు. 12 సంవత్సరాల కాలంలో ప్రజలు విగ్రహాలతో కాదు తుపాకులతో తమ స్వతంత్రాన్ని సాధించుకున్నారు. తమ బ్రెడ్ ను, తమ హక్కులను, తన స్వతంత్రాన్ని ఎలా దక్కించుకోవాలో తెలుసుకున్నారు అన్నారు. సనాతన ధర్మం నేటి సమాజానికి సరిపోదు అన్నారు. మతం పేరుతో దోపిడీ చేయటమే సనాతన ధర్మం లక్ష్యమన్నారు. సనాతన ధర్మం అంటే ఏమిటో సనాతన వాదులు పూర్తి అర్థం చెప్పాలని డిమాండ్ చేశారు. సనాతన వాదులు సనాతన ధర్మంలోని కొంత భాగాన్ని మాత్రమే ప్రజలకు వివరిస్తున్నారు. సనాతన ధర్మం పూర్తి వివరణ ఇస్తే, ఆధునిక ప్రజలు దానిని పూర్తిగా వ్యతిరేకిస్తారని, తమ దోపిడీకి అడ్డుకట్ట వేస్తారని సనాతన వాదులకు తెలుసు అన్నారు. సనాతన ధర్మం పూర్తి అర్థం తెలియని దళితులు, ఇతర కుల సంఘాలు సైతం సనాతన ధర్మంలో తాము ఎక్కడున్నారు చూసుకుంటున్నారే తప్ప, పూర్తిస్థాయిలో సనాతన ధర్మాన్ని వ్యతిరేకించడం లేదన్నారు. సనాతన ధర్మానికి సంబంధించిన రచనలన్నీ హిందీలోనే ఉన్నాయన్నారు. సనాతన ధర్మాన్ని 1916లో హిందూ యువత దిశా నిర్దేశం చేసే మార్గ దర్శకం అంటూ పేర్కొన్నారుఅంటూ పేర్కొన్నారు. దీనిలో శృతి, స్మృతి అనేవి ప్రామాణికాలు అన్నారు. అన్ని విభాగాలకు సనాతన ధర్మంలో పరిష్కారాలు ఉన్నాయని పేర్కొన్నారన్నారు. వ్యక్తులు, కుటుంబాలు, దేశం ఎలా ఉండాలో ఈ జన్మలో చెప్పారన్నారు. వీటిని నాలుగు ధర్మాలు ప్రామాణికంగా తీసుకున్నారన్నారు. వాటిల్లో మనువు రచించిన మనువాదానికి అగ్ర తాంబూలం అందింది అన్నారు. మనువాదం ప్రకారం శూద్రులు అన్ని చెడు వ్యసనాలతో, చెడు పనులు మాత్రమే చేస్తారని చెడు పనులు మాత్రమే చేస్తారని ఉందన్నారు. సూద్రుడు ఎన్ని జన్మలెత్తినా బ్రాహ్మణులకు, అగ్రవర్ణాల వారికి సేవలు చేయటం, బలిదానం అవ్వటమే లక్ష్యం అన్నారు. మనుధర్మం శాస్త్ర ప్రకారం మహిళలు కూడా శూద్రులే అన్నారు. మహిళల యోని నుండి పుట్టిన ప్రతి ఒక్కరు పాపులుగా అభివర్ణించారన్నారు. అందుకే ప్రధాని మోడీ తన తల్లి చనిపోయిన అనంతరం, తాను తల్లి గర్భం నుండి జన్మించలేదని ప్రకటించుకున్నారన్నారు. శూద్రులు ఎన్ని జన్మలెత్తినా శూద్రులు గానే ఇప్పుడు సాగే తప్ప, ఎన్ని పుణ్యాలు చేసిన బ్రాహ్మణులుగా పుట్టారని సనాతన ధర్మం పేర్కొంటుందన్నారు. బ్రాహ్మణ కుటుంబాలలో పుట్టిన మహిళలు కూడా శూద్రులే అని సనాతన ధర్మం పేర్కొంటుందన్నారు. అయితే మగ బ్రాహ్మణులు మాత్రం తల్లి యోని నుండి ఒక పుట్టుక తర్వాత జంధ్యం ధరించి మరో పుట్టుక పుట్టి తాము పునర్జన్మ బ్రాహ్మణులుగా ఆవిర్భవించినట్లు సనాతన ధర్మం పేర్కొంటుందన్నారు. సాంకేతికత, వనరులపై, ఆర్థిక అవకాశాలను ఎవరు వ్యతిరేకించకుండా, తిరుగుబాటు చేయకుండా, ప్రశ్నించకుండా సనాతన ధర్మం కర్మ సిద్ధాంతాన్ని, పునర్జన్మ సిద్ధాంతాన్ని ముందుకు తెచ్చింది అన్నారు. మొదటిలో కేవలం బ్రాహ్మణులు మాత్రమే అన్ని వర్గాల ప్రజల శ్రమను దోపిడీ చేసేవారన్నారు. ఆ తర్వాత కాలంలో తమకు రక్షణగా క్షత్రియులను ఉంచుకొని మిగిలిన వర్గాల ప్రజల శ్రమను దోపిడి చేశారన్నారు.




శూద్రులకు దానం చేసే హక్కు, యజ్ఞం చేసే హక్కు మనుధర్మ శాస్త్రంలో లేదన్నారు. వీరు పుట్టుకతోనే ఒక సామాజిక అంతరాలు, ఆర్థిక ఎదుగుదల లేని వ్యక్తులుగా ఉండాలని సనాతన ధర్మం చెప్తుంది అన్నారు. గౌరవం అయిన యాచకత్వం చేసేది బ్రాహ్మణులు అన్నారు. దానిని హక్కుగా చేసింది సనాతన ధర్మం అన్నారు. దేశం పితృభూమి అని, మాతృభూమి కాదని సనాతన ధర్మం చెప్తుందన్నారు. చివరకు పితృదేవతలకు తర్పణం అంటున్నారే తప్ప, మాతృమూర్తులకు తర్పణం లేదా అని ప్రశ్నించారు. చివరకు సావర్కర్ కూడా హిందుత్వం అనేది ఒక రాజకీయ సిద్ధాంతం అని పేర్కొన్నారు అన్నారు. మన దేశ భాష సంస్కృతం అని సనాతన ధర్మం పేర్కొంటుందన్నారు. ఇప్పుడు మనమంతా దేశంలోని అన్ని భాషలను వదిలేసి, చివరకు ఇంగ్లీష్ ను కూడా వదిలేసి సంస్కృతంలో మాట్లాడాలా అని ప్రశ్నించారు. రాజ్యాంగం ద్వారా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు మనుస్మృతిని గురించి మాట్లాడటం అంటే భారత రాజ్యాంగానికి, ప్రజాస్వామ్యానికి వ్యతిరేకంగా మాట్లాడటమే అన్నారు. సనాతన ధర్మవాదులు ప్రస్తుతం ఉన్న కార్లు, సెల్ ఫోన్లు, టీవీలు వదిలేసి సనాతన ధర్మం ప్రకారం బతకగలరా అని ప్రశ్నించారు. స్త్రీలు, శూద్రులు చదివితే చెవుల్లో సీసం పోయాలా అన్నారు. గురుకులాల్లో కూడా ఇంగ్లీషును నేర్పిస్తున్న నేటి సమాజంలో మనం ఉన్నామన్నారు. ఇవన్నీ మానేసి కార్పొరేట్ శక్తులు గురుకులాల్లో కేవలం బ్రాహ్మణులకు మాత్రమే విద్య చెప్పి బతకగలరా అని ప్రశ్నించారు. నేటి చట్టాల ప్రకారం అంటరానితనం నేరమన్నారు. దీనిని కాదనే దమ్ము సనాతనవాదులకు ఉందా అని అన్నారు. ప్రజాస్వామ్యం అనేది మన దేశానికి సంబంధించింది కాదని సనాతనవాదులు అంటున్నారన్నారు. దేశంలో సనాతన ధర్మం కన్నా ముందే గణతంత్ర వాదం పుట్టింది అన్నారు. ప్రజాస్వామ్య భావన సనాతనం కన్నా ముందే ఉందన్నారు. ఆధునికత అంటే మనిషి స్వతంత్ర జీవన విధానాన్ని ఎంపిక చేసుకునే స్వాతంత్రం ఇచ్చారన్నారు. మతానికి, రాజకీయాలకు ముడి పెట్టకూడదు అన్నారు. ప్రజాస్వామ్య ప్రభుత్వం ఒక మానవ హక్కు అని ఐక్యరాజ్యసమితి కూడా ప్రకటించింది అన్నారు. చచ్చిపోయిన మనిషి మృతదేహాన్ని పక్కన ఉంచి ఫ్రిజ్లో ఉంచిన మాంసానికి పోస్టుమార్టం చేసే సమాజంలో నేడు మనం ఉన్నామన్నారు. అమెరికా ప్రజాస్వామ్యం నేడు కార్పొరేట్ సౌమ్యంగా మారిందన్నారు. వారి ఆయుధాలు అమ్ముకునేందుకు ప్రపంచ దేశాలు యుద్ధం చేయాలని కోరుకుంటాయి అన్నారు. అమెరికా ఆ దేశ ప్రజల కోసం కాకుండా ఆయుధ కార్పొరేటు లాభాల కోసమే పనిచేస్తుందన్నారు. భారతదేశంలో కొంతమేర ప్రజాస్వామ్యాన్ని బతికిస్తుంది గ్రామీణ ప్రాంత ప్రజలు, నిరక్షరాస్యులే అన్నారు. చదువుకున్న ఉన్నత వర్గాల ప్రజలకు ప్రజాస్వామ్యంపై నమ్మకం లేదన్నారు. దేశంలో ప్రశ్నించే, ధిక్కరించే పౌర సమాజం కావాలన్నారు. దేశంలోని పోర్టులు, విమానాశ్రయాలు, రైల్వే, ఎల్ఐసి వంటి వాటిని కార్పోరేటి శక్తులకు అప్పగించడమే ప్రజాస్వామ్యం అన్నట్లుగా కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. 65 లక్షల ఓట్లు తొలగిస్తుంటే అడిగే దిక్కు లేదన్నారు. బీహార్ ఎన్నికలలో 70 శాతం ఓట్లు పోల్ అయినట్లు ప్రకటించిన కేంద్ర ఎన్నికల సంఘం కౌంటింగ్ నాటికి బీహార్ లో ఉన్న 100 శాతం ఓట్లు దాటి ఓట్లు ఎలా లెక్కించబడ్డాయో సమాధానం చెప్పాలన్నారు. ఉత్తర భారత దేశ ప్రజలకు సనాతన ధర్మ వాదులపై నమ్మకం లేదన్నారు. దీంతో కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం కేంద్ర ఎన్నికల సంఘాన్ని తన గుప్పెట్లో పెట్టుకొని ఎన్నికలు నడిపిస్తుంది అన్నారు. ప్రజలు నిరుద్యోగం, ఉపాధి, ప్రకృతి వనరుల అవకాశాలు, దోపిడీలపై ప్రశ్నించకుండా సనాతన ధర్మం మసీదులు కింద ఉన్న గుళ్ళు అంటూ చర్చకి లేవదీస్తూ ఎవరి మెదడులను ముందుకు పోనివ్వడం లేదన్నారు. భారతదేశంలో ఒకే భాష, ఒకే మతం సాధ్యమా అని ప్రశ్నించారు. దేశంలో రామాలయం నిర్మాణం తిండి పెట్టదని ప్రజలు గ్రహించారన్నారు. ప్రజలు నిరుద్యోగం, అవకాశాల గురించి ప్రశ్నించడం ప్రారంభించారన్నారు. సనాతన ధర్మాన్ని సనాతన ధర్మ వాదులే ఆచరించలేని ఆధునిక సమాజంలో మనం ఉన్నాం అన్నారు. మార్పులను ప్రతి ఒక్కరు ఆహ్వానించాలన్నారు. సనాతన ధర్మం పేరుతో దోపిడీకి ప్రతి ఒక్కరూ అడ్డుకట్ట వేయాలని పిలుపునిచ్చారు.

## 17న జిల్లా గ్రంథాలయంలో విశ్వ కళా భారతి 24 వ వార్షికోత్సవం

**గాయత్రి వైభవం పై ప్రసంగం**




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, నవంబర్ 16)**

విశ్వ కళా భారతి 24 వ వార్షికోత్సవాన్ని ఈ నెల 17వ తేదీ సోమవారం సాయంత్రం 5 గంటలకు ఒంగోలు జిల్లా కేంద్ర గ్రంథాలయంలో నిర్వహిస్తున్నట్లు సంస్థ అధ్యక్షులు నాదెండ్ల జ్వాలా ఉమా మహేశ్వర శర్మ వెల్లడించారు. కార్యక్రమానికి అక్షర సాహితీ సమితి అధ్యక్షులు ఎం వి ఎస్ శాస్త్రి అధ్యక్షత వహిస్తారు. ఎన్ వి సీతారామ శర్మ, ఉషశ్రీ జ్యోతి ప్రజ్వలన చేస్తారు. జిల్లా ఖజానా శాఖ అధికారి అన్నా పంతుల జగన్నాథరావు ముఖ్య అతిథిగా పాల్గొంటారు. జిల్లా గ్రంథాలయ సంస్థ సెక్రటరీ జి వి శివా రెడ్డి, ఉప గ్రంథ పాలకురాలు కాళహస్తి సంపూర్ణ, తిరుమల తిరుపతి దేవస్థానం హిందూ ధర్మ ప్రచార పరిషత్ జిల్లా ప్రోగ్రామ్ అసిస్టెంట్ రావినూతల రామకృష్ణ ఆత్మీయ అతిథులుగా విచ్చేస్తారు. అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధర్ శర్మ వేదమాత గాయత్రి వైభవం అనే అంశం పై ఉపన్యసిస్తారు, మార్తాటి ఈశ్వరీ గోపాల రావును విశ్వ కళాభారతి పురస్కారంతో సత్కరిస్తారు. జిల్లా ఖజానా శాఖ అధికారి అన్నాపంతుల జగన్నాథరావు, జంధ్యాల కామేశ్వరి, తదితరులు పోతన విరచిత భాగవత పద్యాలను ఆలపిస్తారు. సాహిత్యాభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని నిర్వాహకులు కోరారు.

## కార్తీక దీపోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, కుమార్తె భవ్య నందిని





**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం టౌన్, నవంబర్ 16)**

పట్టణంలోని కంభం బస్టాండ్‌లో ఆదివారం టిటిడి కళ్యాణ మండపంలో ప్రవచనకర్త తిరుపతికి చెందిన అకెళ్ళ విభూషణ శర్మ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవంలో మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఆయన కుమార్తె భవ్య నందిని పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం ఎమెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ దేవుడి ఆశీస్సులతోనే ఈ సంవత్సరం రాష్ట్రమంతా ముఖ్యంగా మన ప్రాంతంలో మునుపేన్నడు లేని విధంగా మంచి వర్షాలు పడ్డాయన్నారు. చాలా సంవత్సరాల తర్వాత మార్కాపురం చెరువు నిండి అలుగు పారుతుందన్నారు. ఇదంతా దేవుని దయతోనే సాధ్యమైందని అన్నారు. అనంతరం కార్తిక దీపోత్సవంలో పాల్గొని కార్తీక దీపాలు వెలిగించారు.





## మండలంలో ప్రజాదర్బార్ నిర్వహించిన ఎమ్మెల్యే ముత్తుముల



**(షణ్ముఖ వెలుగు, బేస్తవారిపేట, నవంబర్ 16)**

మండలంలో గిద్దలూరు నియోజకవర్గ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్‌రెడ్డి ఆదివారం ప్రజాదర్బార్ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలు తమ సమస్యలను తెలియజేసేందుకు పెద్ద ఎత్తున తరలివచ్చారు. ప్రతి ఒక్కరితో మాట్లాడిన ఎమ్మెల్యే వారి సమస్యలను క్షుణ్ణంగా విని తక్షణమే పరిష్కరించేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. ప్రతి ఒక్క అర్జిని పరిష్కారం అయిన తర్వాత సమాచారం ఇవ్వాలని అధికారులకు సూచించారు. ప్రతి అధికారి బాధితుల సమస్యను తీర్చి జవాబుదారి తనంతో పని చేయాలన్నారు. ఎవరికి ఎలాంటి సమస్య వచ్చినా నేరుగా తనని సంప్రదిస్తే సమస్యను పరిష్కరించేలా కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో బెస్తవారిపేట మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్‌రెడ్డి, కంభం మార్కెట్ యార్డ్ చైర్మన్ పూనూరు భూపాల్‌రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి గుంతిక నరసింహ యాదవ్, బేస్తవారిపేట టౌన్ అధ్యక్షుడు సైదులు, కార్యకర్తలు, ప్రజలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.







On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com